కలం నిఘా
తెలుగు దినపత్రిక
WWW.KALAMNIGHA.COM
హైదరాబాద్ మంగళవారం 3 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 244, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## జవహర్ నగర్‌లో చిన్నారిపై అత్యాచారం?



**జవహర్ నగర్ డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్‌లో ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఉత్తర ప్రదేశ్ నుండి హైదరాబాద్ వలస కూలీలుగా వచ్చిన కమలేష్ హేమ దంపతుల కుమార్తె ను అదే ఉత్తరప్రదేశ్ నుంచి

..మిగతా 2లో

## పార్లమెంటులో ప్రతిష్టంభనకు తెర

రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ
ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం
నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు



2

# రెండు నాలుకల రేవంత్... ఆణి ముత్యాలు

### రేవంత్ రెడ్డి డబుల్ స్టాండర్డ్స్‌ను వీడియో ఆధారాలతో ప్రదర్శించిన హరీష్ రావు

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా ఇప్పుడు మరోలా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి
- పూటకో మాట మార్చడంలో రేవంత్ రెడ్డికి పీహెచ్‌డీ ఇవ్వాలి
- అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్
- ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని ఎత్తి చూపారు
- ఎల్ఆర్ఎస్ మాట మార్చిన తీరును వివరించారు
- ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో రేవంత్ రెడ్డిది ట్రిపుల్ స్టాండ్
- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు



**హైదరాబాద్ నవంబర్ 2 (నిఘా న్యూస్):** పూటకో మాట మాట్లాడడం, మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెట్కెర్లు వేశారు. రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్ఆర్ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు, పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వొజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. ఈ అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారు, అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపిన హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు, ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన

..మిగతా 2లో



## మంత్రుల మద్దతుతోనే... కాకినాడ పోర్టులో స్మగ్లింగ్!

### వాటాల కోసం కూటమి ఎమ్మెల్యేలు తన్నుకుంటున్నారు

**పెద్దమనిషిగా రాజీ కుదురుస్తున్న చంద్రబాబు**
**షర్మిలను మేము రాజకీయ నేతగా గుర్తించడమే లేదు**
**ఆరు నెలల్లో 70 వేల కోట్ల అప్పులు తెచ్చి ఏం చేశారు: పవన్‌పై బొత్స విమర్శలు**

**అమరావతి నవంబర్ 2 (నిఘా న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హా' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని యూనిట్‌కు రూ. 1.20 పైంచారని బొత్స అన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని పెంచుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై

..మిగతా 2లో

## విభజన అంశాలపై సీఎస్‌ల సమావేశం

పలు అంశాలపై కుదరని ఏకాభిప్రాయం



2

## ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం

### అంబులెన్సులు ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో 108, 102 వాహనాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 108 సర్వీసుల కోసం 136 అంబులెన్సులు, 102 సర్వీసుల కోసం 77 అంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఇతర మంత్రులు, నేతలతో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం

..మిగతా 2లో

## కోకాకోలా కంపెనీని ప్రారంభించిన రేవంత్

2

## మహిళా కానిస్టేబుల్ హత్య

### కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు

**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన**
**నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి**
**ఆస్తి వివాదాలే కారణమని భావిస్తున్న పోలీసులు..?**



**హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య

..మిగతా 2లో

## నామినేటెడ్ పోస్టులపై... చంద్రబాబు, పవన్ కసరత్తు

### రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ

**తాజా రాజకీయ పరిణామాల ప్రస్తావన.. కాకినాడలో రేషన్ బియ్యం మాఫియాపై ఆరా**



**అమరావతి నవంబర్ 2 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటన వివరాలను చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకొచ్చినట్లు సమాచారం. అంతే కాకుండా తాజా రాజకీయ పరిణామాలు సైతం ప్రస్తావనకు వచ్చాయి. కాకినాడలో రేషన్ బియ్యం మాఫియా పైనా సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ఇక సోషల్ మీడియాలో పోస్టులపై తీసుకుంటున్న చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన మూడు స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. నేటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ

..మిగతా 2లో



## మావోల భోజనంలో విషం కలిపారా?

### తరువాత కస్టడీలోకి తీసుకుని ఎన్‌కౌంటర్ చేశారు

**బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం పిటిషన్**
**మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి**
**పోలీసులకు హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్ డిసెంబర్ 8(నిఘా న్యూస్):** ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు

..మిగతా 2లో

## నేను పేదల పక్షానే ఉంటా

### ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్ నవంబర్ 2 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ

..మిగతా 2లో

## పార్లమెంట్ ముట్టడికి... ఢిల్లీకి రైతుల మార్చ్

కేంద్ర వైఖరికి నిరసనగా మళ్లీ రైతుల పోరుబాట



2

## జగన్ ఆస్తులు వివరాలను... రెండు వారాల్లో అందించండి

### వైఎస్ జగన్ ఆస్తులపై సీబీఐ, ఈడీలను ఆదేశించిన సుప్రీంకోర్టు



**అమరావతి నవంబర్ 2 (నిఘా న్యూస్):** వైఎస్ జగన్ ఆస్తుల కేసులపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జగన్ ఆస్తులు కేసులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీబీఐ, ఈడీలను ఆదేశించింది. ఈ కేసులకు సంబంధించిన పూర్తి

..మిగతా 2లో




# కోకాకోలా కంపెనీని ప్రారంభించిన రేవంత్

**సిద్దిపేట డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియ తిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించక పోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగారు. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

# ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి...**

ఏర్పాటు చేసిన సభలో 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. 33 ట్రాన్స్‌జెండర్ల క్లీనిక్‌లను ప్రారంభించడంతో పాటు 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. మైత్రి ట్రాన్స్ క్లీనిక్‌లు ప్రతి గురువారం సేవలందించనున్నాయి. కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి రాష్ట్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల సంఖ్య 37కి పెరిగింది.

## మంత్రుల మద్దతుతోనే...
# కాకినాడ పోర్టులో స్మగ్లింగ్!

**మొదటి పేజీ తరువాయి...**

దుష్ప్రచారం చేశారని. కూటమి ప్రభుత్వం గత 6 నెలల్లో చేసిన రూ. 70 వేల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయని అడిగారు. మీ సోకులకు వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. పెన్షన్లు తప్ప ఒక పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయిందని బొత్స అన్నారు. గతంలో పథకాలు అందడం వల్ల మార్కెట్ మంచిగా ఉండేదని చెప్పారు. ఇప్పుడు వ్యాపారాలేమీ జరగడం లేదని అన్నారు. వాటాల కోసం ఎమ్మెల్యేలు తన్నుకుంటున్నారని, ఆ గొడవలకు చంద్రబాబు పంచాయితీ చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు. బెల్ట్ షాపులకు కూడా వేలం వేస్తున్నారని, తమ సమీప గ్రామంలో బెల్టు షాపుకు రూ. 50 లక్షలకు వేలం వేశారని చెప్పారు. షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు చేసుకున్నారు.

# మహిళా కానిస్టేబుల్ హత్య

**మొదటి పేజీ తరువాయి...**

చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు నాలుగు సంవత్సరాలు తను హాస్టల్‌లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్‌నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది. అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు

## జవహర్ నగర్‌లో
# చిన్నారిపై అత్యాచారం?

**మొదటి పేజీ తరువాయి...**

వలస కూలీగా వచ్చిన రామేశ్వర్ యాదవ్ (25 ) అరుంధతి నగర్ లో ఉన్న జాలి కంపెనీలో వికాస్ అనే యజమాని దగ్గర కూలిగా పనిచేస్తూ ఆదివారం ఎవరు లేని సమయంలో దగ్గరలో ఉన్నటువంటి నిర్మానుష్యంగా ప్రాంతంలో ఉన్న పొదల్లోకి ఆరు సంవత్సరాల ఆ బాలికని తీసుకువెళ్లి అత్యాచారానికి ఓడి కట్టడం జరిగిందని స్థానికులు తెలిపారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం సంఘటనా స్థలానికి చేరుకున్న జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభనకు తెర

### రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ
### ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం
### నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ నవంబర్ 2(నిఘా న్యూస్):** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాలపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెర పడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్‌సభలో, 16, 17వ తేదీల్లో రాజ్యసభలో చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపూర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని, రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడిరచారు. లోక్ సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్లు కిరణ్ రిజిజు వివరించారు. రాజ్యాంగంపై మొదట లోక్ సభలో చర్చించాలన్న నిర్ణయానికి అందరూ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే నోటీసు ఇవ్వడం ద్వారా మాట్లాడొచ్చని, అంతే తప్ప సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం మంచిది కాదని స్పీకర్ చెప్పారని వెల్లడిరచారు. స్పీకర్ ప్రతిపాదనకు అందరూ సమ్మతించారని తెలిపారు.

# విభజన అంశాలపై సీఎస్‌ల సమావేశం

**అమరావతి డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల విభజన అంశాలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు మంగిళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో సోమవారం సమావేశం అయ్యారు. రాష్ట్ర పునర్వవస్థీకరణ చట్టంలోని అంశాలపై ఏపీలో తొలిసారిగా సీఎస్‌లు భేటీ అయ్యారు. అధికారుల కమిటీ సమావేశానికి ప్రాధాన్యం సంతరించకుంది. ఏపీ - తెలంగాణా సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశం జరిగింది. విభజన చట్టంలోని 9.10 షెడ్యూలు సంస్థల ఆస్తుల పంపకాలపై సీఎస్‌ల కమిటీ చర్చించినట్లు తెలుస్తోంది. విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల పరస్పర మార్పిడి, వృత్తి పన్ను పంపకంపై అధికారుల కమిటీ చర్చించినట్లు సమాచారం. ఉమ్మడి సంస్థల ఖర్చులను తిరిగి చెల్లించే అంశంపై కూడా చర్చించే అవకాశం ఉంది. విభజన పూర్తి కాని సంస్థలకు చెందిన నగదు నిల్వలపైనా అధికారుల కమిటీలో చర్చించారు. షెడ్యూలు 9,10 లోని సంస్థల బ్యాంకు ఖాతాల్లో పంపకం కాకుండా మిగిలిపోయిన రూ. 8 వేల కోట్ల అంశంపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి ఆ రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి రఘునందన్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎక్సైజు శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ, కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్ కుమార్ , పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్‌లు, ఏపీ నుంచి సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ , ఆర్థిక శాఖ కార్యదర్శి జానకి, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఏపీ జెన్కో సీఎండీ చక్రధర్ బాబు, వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు ఏ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో ముఖ్యమంత్రుల భేటీ

కాగా.. గతంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి ప్రజా భవన్ వేదికగా సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల అధికారులు కూడా పాల్గొన్నారు. అయితే ఇద్దరు సీఎంల భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై మాట్లాడారు. ప్రధానంగా షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజనపై చర్చించారు. విద్యుత్ సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించారు.

### భిన్న వాదనలు ..

ఏపీ తెలంగాణ సీఎస్‌ల సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్ర విభజన చట్టంలోని 9, 10షెడ్యూల్‌లో ఉన్న కార్పొరేషన్లు, సంస్థల విభజనపై రెండు రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తోంది. 9వ షెడ్యూల్లో 91 కార్పొరేషన్లు ఉండగా 23 కార్పొరేషన్లపై రెండు రాష్ట్రాల మధ్య భిన్న వాదనలు వచ్చాయి. విభజన చట్టంలోని హెడ్ క్వార్టర్ అనే పదానికి భిన్నవాదనలను రెండు రాష్ట్రాలు వినిపిస్తున్నాయి.

### కుదరని ఏకాభిప్రాయం..

కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని మాత్రమే హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. కార్పొరేషన్‌కు చెందిన అన్ని భవనాలను హెడ్ క్వార్టర్‌గా పరిగణించాలని ఏపీ ప్రభుత్వం అంటుంది. దీంతో ఆర్టీసీ ఆస్తుల విభజనపై రెండు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. 9వ షెడ్యూల్‌లోని 23 సంస్థలపై రెండు రాష్ట్రాల మధ్య వాగ్వాదం నడుస్తోంది. అందులో ఏపీఎస్‌ఆర్టీసీ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏపీ జెన్కో , ట్రాన్స్‌కో సంస్థల ఆస్తుల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు.

### ఆ విద్యా లయాలపై వివాదం

ఇద్దరు సీఎస్ ల భేటీలో ఈ సమస్యలపై పరిష్కరించే అవకాశం ఉంది. 10వ షెడ్యూల్ లో మొత్తం 142 సంస్థలు ఉండగా 30 సంస్థల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు వెల్లువెత్తాయి. విభజన చట్టంలోని సెక్షన్ 75ప్రకారం స్థానికత ఆధారంగా ఆ సంస్థలు ఆయా రాష్ట్రాలకు చెందుతాయనడాన్ని ఏపీ వ్యతిరేకిస్తుంది. 10వ షెడ్యూల్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి సంస్థ, అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, ఏపీ ఫారెస్ట్ అకాడమీ, పోలీస్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, ఇంటర్మీడియట్ బోర్డు, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, వ్యవసాయ విశ్వవిద్యాలయం, మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు అకాడమీ, అంబేద్కర్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ వంటి 30 సంస్థలపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తోంది.

### విద్యుత్ బకాయిలపై

విద్యుత్ బకాయిల విషయంలోనూ వివాదం ఉంది. 2014జూన్ నుంచి 2017 జూన్ 10 వరకు ఏపీ జెన్‌కో నుంచి తెలంగాణ తీసుకున్న విద్యుత్‌కు రూ. 3441కోట్లు రావాలని ఏపీ చెబుతోంది. సకాలంలో చెల్లించనందుకు ఆలస్యం రుసుం కింద మరో రూ.3315 కోట్లు కలిపి మొత్తం రూ. 6756 కోట్లు చెల్లించాలని ఏపీ డిమాండ్ చేస్తోంది . ఏపీ నుంచే తమకు రూ. 17,828కోట్లు రావాల్సి ఉందని తెలంగాణ వాదిస్తోంది. ఏపీకి చెల్లించాల్సినవి రూ.4887 కోట్లు తీసేసి మిగతా రూ. 12940 కోట్లు తమకే ఏపీ నుంచి రావాలని తెలంగాణ అంటోంది. ఈ అంశాలపై సీఎస్‌ల సమావేశంలో చర్చించారు.

# మావోల భోజనంలో విషం కలిపారా?

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృత దేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్‌హెచ్‌ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను డిసెంబర్ మూడవ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై డీజీపీ జితేందర్‌రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడిరచారు. హైకోర్టు, ఎన్‌హెచ్‌ఆర్సీ సూచనల మేరకు శవ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్‌కౌంటర్ కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్ ప్రెస్ నోట్‌లో వివరాలు వెల్లడిరచారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్‌లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్ బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్‌కౌంటర్ ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్‌కౌంటర్ జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# నామినేటేడ్ పోస్టులపై చంద్రబాబు, పవన్ కసరత్తు

**మొదటి పేజీ తరువాయి...**



కావడం ఆసక్తి రేపింది. ఈ భేటీలో రాజ్యసభకు వెళ్లే వారి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. టీడీపీకి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నిక ద్వారా పెద్దల సభలోకి మళ్లీ ఎంట్రీ అవ్వాలని భావిస్తోంది. అయితే రాజ్యసభ రేసులో టీడీపీ నుంచి మాజీ రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, ఇక గుంటూరు ఎంపీ సీటును త్యాగం చేసిన మాజీ ఎంపీ గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. జనసేన కూడా ఓ స్థానాన్ని అడుగుతున్నట్లు సమాచారం.పొత్తు ధర్మంలో భాగంగా అనకాపల్లి లోక్ సభ సీటుని త్యాగం చేసిన మెగాబ్రదర్ నాగబాబు కూడా రేసులో ఉన్నారని సమాచారం. దీంతో ఆయనకు రాజ్యసభ అవకాశం ఇవ్వాలన్న వాదన వినిపిస్తోంది. ఇక బీజేపీ కూడా మిత్రధర్మంగా తమకు ఒక సీటును ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఆపార్టీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి రేసులో ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది. రాజ్యసభకు డిసెంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు గడువు డిసెంబర్ 13. డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనుంది ఎన్నికల సంఘం. కాగా ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.. ప్రస్తుతం వైసీపీ బలం 11 మాత్రమే. అందువల్ల ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచే అవకాశం లేదు. దీంతో మొత్తం రాజ్యసభ స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి. అలాగే రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చించారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి అమరావతి పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఇటీవల ఢిల్లీ వేదికగా చోటు చేసుకున్న కీలక పరిణామాలపై వీరు చర్చించారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు.ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలో త్వరలో నాలుగో జాబితా విడుదలపై కసరత్తు చేస్తున్నారు. అందులోభాగంగా పలువురి పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మూడు జాబితాల విషయంలో ఎటువంటి వివాదాలకు తావు లేకపోవడంతో నాలుగు జాబితా సైతం కష్టపడి పని చేసిన వారికి పదవులు కేటాయించాలని వీరిద్దరు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. మరో 15 రోజుల్లో నాలుగో జాబితా విడుదల చేసే అవకాశముంది. కాకినాడ పోర్ట్ నుంచి ప్రజా పంపిణి బియ్యం స్మగ్లింగ్ అవుతున్న నౌకను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా సీజ్ చేయించారు. ఈ నేపథ్యంలో ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఈ అంశంపై వైసీపీ నేతలు పేర్ని నాని, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బియ్యం అక్రమ రవాణా విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయిన విషయం విధితమే. తాజాగా వీరి భేటీలో ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించినట్లు సమాచారం ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా ఈ మూడు పార్టీలకు చెందిన ఆశావహులు. ఎన్నికల బరిలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో వారికి నామినేటేడ్ పదవులు కేటాయిస్తామని. ముందే పార్టీల అధినేతలు హామీ ఇచ్చారు. దీంతో ఈ ఎన్నికల్లో కూటిమ ఘన విజయం సాధించింది. దీంతో నామినేటేడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసింది. నాలుగో జాబితా విడుదలకు రంగం సిద్ధం చేస్తుంది.

## పార్లమెంట్ ముట్టడికి...
# ఢిల్లీకి రైతుల మార్చ్

**న్యూఢిల్లీ నవంబర్ 2 (నిఘా న్యూస్):** కేంద్రం వైఖరికి నిరసనగా రైతులు మళ్లీ పోరుబాట పట్టారు. తమ డిమాండ్ల విషయంలో మోదీ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు మరోసారి కదం తొక్కారు. తమ డిమాండ్ల సాధన కోసం నేడు పార్లమెంట్ కాంప్లెక్స్ ముట్టడికి రైతు సంఘాల నేతలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం యూపీ రైతులు నోయిడా నుంచి ఢిల్లీకి మార్చ్ నిర్వహించారు. రైతుల ఆందోళనతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రైతుల పాదయాత్రతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్లపై రైతులు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నా కేంద్రం స్పందించడం లేదు. వారితో చర్చలకు సైతం సుముఖత చూపడం లేదు. దీంతో కేంద్రం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతుల డిమాండ్ల సాధనకు ఈ నెల 6న దేశ రాజధాని ఢిల్లీకి పాదయాత్ర నిర్వహించాలని పంజాబ్‌కు చెందిన రైతు నేత శర్వణ్ సింగ్ పంధేర్ పిలుపునిచ్చారు. దేశంలోని రైతులందరూ వారివారి నేతలు, సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్రగా ఢిల్లీకి కదిలి రావాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని భద్రతా దళాలు ఫిబ్రవరి 13న నిలిపివేయడంతో వారు పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనౌరి ప్రాంతాల్లో నిలిచిపోయారని పంధేర్ ఆదివారం మీడియా సమావేశంలో చెప్పారు. శంభు, ఖనౌరిలలో రైతులు 293 రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారన్నారు.

## రెండు నాలుకల రేవంత్...
# ఆణి ముత్యాలు

**మొదటి పేజీ తరువాయి...**

సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే, తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు, తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే, ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్‌ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే, ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## జగన్ ఆస్తులు వివరాలను...
# రెండు వారాల్లో అందించండి

**మొదటి పేజీ తరువాయి...**

వివరాలు రెండు వారాల్లోగా అందించాలని కింది కోర్టులో ఉన్న డిశ్చార్జ్ పిటిషన్ల వివరాలు ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది. వీటితో పాటుగా తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలు అందించాలని సుప్రీం కోర్టు పేర్కొంది. అలాగే సీబీఐ, ఈడీ కేసుల వివరాలు విడివిడిగా చార్ట్ రూపంలో అందించాలని, ఈ మేరకు అన్ని వివరాలతో అఫిడవిట్లు రెండు వారాల్లో దాఖలు చేయాలని ఆదేశించింది. వైఎస్ జగన్ ఆస్తుల కేసులపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ ఆలస్యం అవుతోందని.. కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని గతంలో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సోమవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణ చేయగా.. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే ఆదేశాలున్నాయని ఇరుపక్షాల లాయర్లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లు కోర్టుకు తెలిపారు.

# నేను పేదల పక్షానే ఉంటా

**మొదటి పేజీ తరువాయి...**

తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరులు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్‌ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు.అదీ ఆమెకు ట్కెంకు జీతాలు ఇవ్వకుండా అని ఆర్‌ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు. హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల పాసైతరు మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా, పరిస్థితిని మీరెట్ల చూస్తరని రేవంత్‌ని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.



తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోకి జనగామ జిల్లా కేంద్రానికి చెందిన పద్మశాలి నేత వంగరి అశోక్ ను గ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు అందజేశారు. పద్మశాలి జాతి చైతన్యం కోసం ఉపాధి అవకాశాలు వృత్తి ఉద్యోగ అవకాశాలు కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

–హైదరాబాద్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):

## మృతుడి కుటుంబానికి సాయం

### న్యాయవాది ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్




**హన్మకొండ, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన గుండాల భయన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు నగదు సహాయం అందించారు. గుండాల భయన్న కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసి శ్రీనివాస్, మాదాసి సాంబయ్య, గుండాల మోహన్, మాదాసి సారంగం, గుండాల మల్లస్వామి, మాదాసి సిద్ధార్థ, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ పురస్కారానికి ప్రభాకర్ ఎంపిక



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** పట్టణవాసి, కవి, రచయిత, పరిశోధకుడు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి డాక్టర్ యం. ప్రభాకర్ రచనా రంగంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ జాతీయ పురస్కారానికి ఎంపిక కాబడ్డారు. ఈనెల 8వ తేదీన హైదరాబాదులో ఆయన ఈ పురసారాన్ని సిఈఓ సత్యవోలు రాంబాబు చేతుల మీదుగా అందుకోనున్నారు. యం. ప్రభాకర్ ఇప్పటికి 20 పుస్తకాలు రచించారు. అందులో జననం ౦ జీవనం ౦ మరణం, అయోధ్య, ఆలియ నిగూఢ రహస్యాలు, కాశీ రహస్యం, తృతీయ ప్రకృతి, తదితర పుస్తకాలు ప్రాచుర్యం పొంది విశేషంగా పాఠకులను ఆకట్టుకున్నాయి. ప్రభాకర్ ప్రస్తుతం జనసేన రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కు ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

### అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** పట్టణంలోని ధర్మల్ రోడ్డులో వున్న విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అడ్వాన్స్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం కమిటీ పెద్దలు వృద్ధుల యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నక్కొల్ల బాలు, వైస్ ప్రెసిడెంట్ వినయ్, సెక్రటరీ పి.టి.సమూయేలు, జాయింట్ సెక్రటరీ స్వరూపము, మెంబెర్స్ బందెల స్వామీదాస్, సునిల్, ప్రసాద్, డేవిడ్ రాజ్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటీ కళాశాలలో ప్రాజెక్ట్ ఎక్స్ పో



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, సివిల్ డిపార్టుమెంటు హెచ్చోడి సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, మోడల్ మేకింగ్ చక్కగా చేశారని అన్నారు. ప్రాజెక్టు ఎక్స్ పోలో భాగంగా హెచ్చోడి సురేష్ బాబు మాట్లాడుతూ ఐడియాలు మోడల్ మేకింగ్ ద్వారా అమలు చేయబడతాయి. ప్రయోగాత్మకంగా విజయాన్ని సాధిస్తాయని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్ రెడ్డి లు ఈ ప్రాజెక్టు ఎక్స్ పో విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా వున్నాయని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేంకటేశ్వర రెడ్డి, హెచ్చోడీలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# రైతులను ముంచి సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్

- నాడు కాళేశ్వరం, నేడు మూసినది పేరున దోపిడీ
- హామీలను నెరవేర్చని జిల్లామంత్రి దామోదర రాజనర్సింహ
- బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





**సంగారెడ్డి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** రాష్ట ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైయిందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ ఎక్కడ అమలు కావడం లేదనీ తెలిపారు. మళ్ళీ రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అరు గ్యారంటీలు అమలు జడలేదని తెలిపారు. మహిళకు 2500 మహాలక్ష్మి పథకం అన్నారు ఎంత మందికి ఇచ్చారో ప్రజలకు తెలుపని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటి ఇస్తామని విద్యార్థులను మోసం చేసిందని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు కట్టు కథలు తెలిపి కాంగ్రెస్ గద్దె నెక్కిందని తెలిపారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజలకు ఇచ్చిన హామీలు నేటికీ నేరవేర్చడం పూర్తిగా విఫలం అయ్యాడని ఆరోపించారు. రాష్ట ప్రజల నమ్మకం వమ్ము చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం అధికార మార్పిడి మాత్రమే జరిగింది కానీ పరిపాలన కాదు అని అన్నారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి తెలంగాణ సంపదను దోచుకోవడంలో పోటీ పడుతున్నార పేర్కొన్నారు. నాడు కాళేశ్వరం పేరుతో బి అర్ ఎస్ ప్రభుత్వం లక్ష 50 వేల కోట్లు దోచుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం దోచుకుంటే ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంభం మూసి పేరుతో దోచుకుంటుందన్నారు. రైతురుణ మాఫీ పేరుతో రైతులను ధగా చేసిందని తెలిపారు. కాంగ్రెస్ నిత్యం రైతులను మోసం చేస్తూ రైతు పండగ పేరుతో మళ్ళీ కొత్త మోసం తెరలేపిందని అన్నారు. రైతులను ముంచే సంబరాలు ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థులకు హాస్టల్స్ నాణ్యమైన భోజనం పెట్టడం లేదని తెలిపారు. ఒక్క సంవత్సర కాలంలో ఏమి సాధించారని రైతు సంబరాలు తెలుపాలని పేర్కొన్నారు. రైతు సంబరాలపై జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజలకు సమాధానం చెప్పిలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సభ్యులు అందెల్లి రవీందర్ రాష్ట నాయకులు రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే జిల్లా ప్రధాన కార్యదర్శులు అనంతరావు కులకర్ణి మాణిక్ రావు రాజశేఖర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రాజు గౌడ్ బీజేపీ నాయకులు పోచారం రాములు నర్సింగ్ రావు, పటాన్ చేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా కార్యాలయ కార్యదర్శి విజయ్ కుమార్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మినా గౌడ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించిన ప్రజా పాలన

### భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. భువనగిరి మున్సిపల్ లోని ఇందిరా నగర్ లో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయోత్సవ కార్యక్రమంలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వమే మన దగ్గరికి వచ్చేలా ప్రజాపాలన తీసుకోరావడం జరిగిందని అన్నారు. ప్రజాపాలన ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం, నిర్లిప్తత ఉండకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ముఖ్య ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పథకాలను అందరికీ ప్రతి పేదవానికి అందాలని అన్నారు. మన ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగా నేనున్నానంటూ ఏ కష్టం వచ్చినా అందుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గత సంవత్సరం నుండి ప్రభుత్వ వచ్చి వారం రోజులు గడవక ముందే ప్రజల్లోకి ప్రజాపాలనను తీసుకురావడం జరిగిందని ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు, దానితో ప్రజలకు ఎంతో మేలు జరగడమే కాకుండా ప్రభుత్వమే మీ వద్దకు వచ్చేలా తీసుకు వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారెంటీల పథకాలపై ప్రజలకు సవినయంగా వివరించడమే కాకుండా, ఆ పథకాలు అందడంలో ఎలాంటి సందేహాలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఫలాలు పోందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్ గోపే బాబు మున్సిపల్ సిబ్బంది పొట్ట శ్రీనివాస్, వసంత, బర్రె శ్రీధర్, మంజు, రాధా, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సు

### మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో నిర్వహణ




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** పట్టణంలోని ఖాదర్ హుస్సేన్ మజీద్ వీధిలో జమాఅతే ఇస్లామీ హింద్ ఆఫీస్ లో భారత రాజ్యాంగ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్ఫేర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్బు సుభాన్ పాల్గొని భారత రాజ్యాంగ పీఠిక అర్థాన్ని ప్రజలకు వివరించారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ, సాంఘిక,ఆర్థిక, న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్రాన్ని, అంతస్తులోనూ, ఆకాశాల్లోనూ సమానవత్వాన్ని, సమకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి, మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26న ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం అనే పీటికను ప్రజలకు అర్థం అయ్యేలా ఒక్కొక్కటిగా అవగాహన కల్పించారు. కావున భారత పౌరులందరూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం ఒక మతం ఆధారంగా నడవదు రాజ్యాంగం ఆధారంగా నడుస్తుంది మతం అనేది వ్యక్తిత్వం, దేశం లో జీవించే ప్రతి భారతీయునికి సమాన హక్కులు కలిగిన దేశం ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్, మీడియా కార్యదర్శి అస్లాం, కోశాధికారి ఇస్మాయిల్,ఎంపిజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో బాక్స్ డ్రైన్ నిర్మాణాలు చేపట్టండి

### ప్రజావాణిలో జోనల్ కమిషనర్ ను కోరిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి




**మల్కాజిగిరి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం పరిధి లో సమస్యాత్మక ప్రాంతాల్లో బాక్స్ డ్రైన్స్, ఫైపు లైన్ నిర్మాణాలు, అవుట్ లెట్ ల నిర్మాణాలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం జోనల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి సందర్భంగా ఎమ్మెల్యే గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ వినతి పత్రం సమర్పించారు. మిర్జాలగూడలో పైపుల నిర్మాణం జరుగుతున్నందున దానికోసం అవుట్లెట్, మల్లికార్జున నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణంతో పాటు ఈస్ట్ ఆనంద్ బాగ్ నుండి జెట్ఈఎస్ చౌరస్తా మీదుగా రెండు బాక్స్ డ్రైన్ లు నిర్మించాలని, తద్వారా వర్షాకాలంలో ముంపు ప్రాంతాలలో వరదనీరు ఇళ్లల్లోకి చేరకుండా నేరుగా బాక్స్ డ్రైన్ ద్వారా నీరు బయటికి వెళ్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. గల్ఫ్ లింక్ కాలనీ స్వర్ణాంధ్ర కాలనీ డ్రైనేజీ సమస్యతో పాటు గౌతమ్ నగర్ డివిజన్ పలు సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ను ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్ బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ కాలనీ వాసులు జైగిరి లక్ష్మీనరసింహ స్వామి కాలనీ వాసులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వర్మీ కంపోస్టు విక్రయాన్ని ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, డిశంబరు 2 (నిఘా న్యూస్):** వర్మీ కంపోస్టు విక్రయాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం బయట ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు స్టాల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్మీ కంపోస్టు పంచాయతీల నుండి స్వయం సహాయక సంఘాలకు సరఫరా చేస్తే వారు విక్రయిస్తారని చెప్పారు. దూసి పంచాయతీ నుండి వర్మీ కంపోస్టు స్టాల్ ను ఏర్పాటు చేశారు. పంచాయతీలకు క్యూ ఆర్ కోడ్ ఉండాలని, దాని ద్వారా వర్మీ కంపోస్టు పేమెంట్ తీసుకోవాలని డిపిఓ ను ఆదేశించారు. వర్మీ కంపోస్టు అందరూ కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలన్నారు. మున్సిపాలిటీల నుండి వర్మీ కంపోస్టు స్టాల్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆర్గానిక్ పంటలు పండించే రైతుల ఫోన్ నంబర్లు తీసుకొని వారికి ఫోన్ చేసి వర్మీ కంపోస్టు విక్రయంపై రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. ఆర్గానిక్ పంటలు పండించే రైతుల ఫోన్ నంబర్లు మార్కెటింగ్ శాఖ ఎడి వద్ద ఉంటాయని చెప్పారు. వర్మీ కంపోస్టు రైతులకు ఉపయోగకరంగా ఉండాలన్నారు. ఉద్యానవన శాఖ, ఉపాధి హామీ నుండి వర్మీ కంపోస్టు ఉపయోగాల పై రైతులకు తెలియజేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కె.భారతి సౌజన్య, దూసి పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**హబ్సిగూడ, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లోని శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా బాబు రావు సభ్యులుగా విపిన్ అగర్వాల్ రఘు సింగమనేని మల్లాది రమాకాంత్ రెడ్డి అమర వాణి మేక ధర్మ రాజు రాఘవేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్ ఈఓ వెంకన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది అగి రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు విజయ్, కంది శ్రవణ్ రెడ్డి ధర్మేందర్ నాయక్, రాజన్న, ఉపేందర్ రెడ్డి నర్సింగ్ రావు జావీద్, సాయి, టీంకు లక్ష్మి నారాయణ రాహుల్ విజయ్ భాస్కర్ మహేందర్ యాదగిరి, విసు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకా నగర్ లో ఉర్సు ఉత్సవం



**చిలుకానగర్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్లోని హజరత్ బద్రుద్దీన్ అహ్మద్ కబూల్ మదర్, హజరత్ జిందా షా మదర్ దర్గాలో ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలని చిల్కానగర్ డివిజన్ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ శాంతులతో ఉండే విధంగా ఆ బాబా ఆశీస్సులు డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, మహమూద్, అశోక్ చారి, ఎండీ.షఫీ, ఎండీ.గౌస్, నర్సింగరావు హమీద్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి నిర్మాణం కోసంస్థలం కేటాయించాలి

### కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**పహాడీషరీఫ్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వంలో జల్ పల్లి మున్సిపాలిటీకి మంజూరైన 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు మున్సిపాలిటీ టిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్, కో ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జల్పల్లి మున్సిపాలిటీ కి 30 పడగల ఆసుపత్రి మంజూరు అయింది అన్నారు. అట్టి ఆసుపత్రి నిర్మాణం కోసం మామిడిపల్లిలోని వాక్స్ బోర్డ్ స్థలమైన సర్వేనెంబర్ 91లో స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బర్కత్ అలీ, ఆరిఫ్ అలీ, బాదర్, సలీం, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులకు ఆటోలో మద్యం సరఫరా


### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు



**నిజాంపేట్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో బెల్ట్ షాపులు రద్దుచేసినప్పటికీ నిజాంపేట్ లక్ష్మీనరసింహ వైన్స్ యజమాన్యం నిజాంపేట్ మండల పరిధిలోని బెల్ట్ షాపులకు ఆటోలో మద్యం నిల్వచేసి అక్రమంగా తరలిస్తున్న యజమాన్యంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## దేశ రక్షణలో మృతి చెందిన సైనిక కుటుంబాలకు విరాళాలు

### సాయుధ దళాల విరాళాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



శ్రీకాకుళం, డిసెంబరు 2 (నిఘా న్యూస్): దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం సాయుధ దళాల పతాక దినోత్సవం కోసం విరాళాల సేకరణ పోస్టర్ ను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం అక్షర వెలుగు పుస్తకాన్ని విడుదల చేశారు. ఆయన వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిఈఓ తిరుమల చైతన్య ఉన్నారు.

## కలెక్టరేట్ లో ట్రెజరీ గార్డు అనుమానాస్పద మృతి



శ్రీకాకుళం, డిసెంబరు 2 (నిఘా న్యూస్): శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ ట్రెజరీ విభాగంలో గార్డుగా పని చేస్తున్న కానిస్టేబుల్ సవర జోక్యో (55) సోమవారం మృతి చెందారు. విధి నిర్వహణలో భాగంగా మృతి చెందడంతో ఎస్.ఐ.హరికృష్ణ ఈయన మృతిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. విధి నిర్వహణ లో మృతి చెందడం వెనుక మరేదైనా కోణం ఉందేమోనని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై హరికృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జనవాసాల మధ్య రైస్ మిల్లు

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు




వేములవాడ, నవంబర్ 2 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుంచి వడ్ల రైస్ మిల్ వల్ల ఇక్కడ ఉన్న స్థానిక నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులు, దుమ్ము, ధూళి, ఉనుకవల్ల, గాలికి ఇండ్లపై వ్యాపిస్తూ ఉండలేని పరిస్థితులలో అలాగే తీవ్ర అనారోగ్యాల పాలై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ కార్యదర్శికి, మండలాధికారులకు దృష్టికి తీసుకు వచ్చిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులు, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఈ వడ్ల రైస్ మిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని వడ్ల రైస్ మిల్ దస్ట్ పైకి లేవకుండా మరమ్మత్తులు చేపట్టుకోవాలని వడ్ల రైస్ మిల్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని రత్నంపేట కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ డాక్టర్లకు యూనిఫామ్ అందజేసిన దాత



అమీర్ పేట, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): నగరంలోని ఎస్సార్ నగర్ కు చెందిన తిరుమల, వారి తల్లి అరవిందమ్మ జ్ఞాపకార్థం అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ వినాయక్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేయు (ఆపరేషన్ థియేటర్) డాక్టర్లకు, వైద్య సిబ్బందికి శస్త్ర చికిత్స చేయు ఏక రూప దుస్తులు, (యూనిఫామ్) చేతి తొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్. ఎం. ఓ డాక్టర్ వినాయక్ మాట్లాడుతూ రూ.25 వేల ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన దాత తిరుమలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి సహాయ సహకారాలు అందించడానికి ఇంకా దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ప్రజావాణికి 72 ఫిర్యాదులు



మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 72 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ఆన్ లైన్ పెండింగ్ అప్లికేషన్లను సంఖ్యను వివరిస్తూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# మాటలు తప్ప చేతుల్లో పనికిరాని ఎమ్మెల్యే మర్రి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లితోనే మల్కాజ్గిరి అభివృద్ధి
- మైనంపల్లి మంజూరు చేయించిన పనులకు కొబ్బరికాయలు కొడుతున్న వైనం
- ఎన్నికల వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చని ఎమ్మెల్యే
- మల్కాజ్గిరి కాంగ్రెస్ నేతల ఆరోపణలు





మల్కాజిగిరి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): మాటలు తప్ప చేతల్లో కనిపించని మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు చేసిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు ఆయనపై విమర్శలు చేశారు. వినతి పత్రాలు, అధికారులపై తప్పుడు కేసులు పెట్టడం తప్ప కొత్తగా నియోజక వర్గానికి సాధించి పెట్టిన అభివృద్ధి ఏమి లేదు అన్నారు. ఇప్పటికి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఏరియా ఇంచార్జి మైనంపల్లి హనుమంతరావు సహకారముతో జరుగుతున్న అభివృద్ధి పనులు మాత్రమే అన్నారు. యాదాది పాలన సందర్భంగా సోమవారం అనంద్ బాగ్ మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గం పరిధి కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్లు మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై ఘాటైన విమర్శలు చేశారు. నియోజకవర్గంలో ఆయా వర్గాల ప్రజలకు ఎన్నికల సమయంలో ఆయన అనేక వాగ్దానాలు చేశారు. కానీ అవేవి అమలు చేయలేదని మండి పడ్డారు. కాంగ్రెస్ నాయకులు అభ్వివృద్దిని అడ్డుకుంటున్నారని సాకులు చెబుతూ కాలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు కాలం ఎల్లదీస్తున్నారని ఈ సందర్భంగా మాట్లాడారు. మల్కాజిగిరి ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పట్ల మైనంపల్లి హనుమంతరావు కృషిని శంకిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలుపొంది సంవత్సర కాలమైన మర్రి రాజశేఖర్ రెడ్డి ఒక నయాపై అభివృద్ధి చేయలేదని కేవలం వినతి పత్రాలకే పరిమితమయ్యారని, తను చేసిన పని ఏమిటో శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మైనంపల్లి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే కొబ్బరికాయలు కొడుతూ తానే చేస్తున్నానని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. మౌలాలి కమాన్, ఆర్ యు బి పనులు మైనంపల్లి హయాంలో జరిగినవేనని పేర్కొన్నారు. ఇప్పుడు సంవత్సరంలో సుమారు 21 కోట్లు అభివృద్ధి పనులను మైనంపల్లి జీహెచ్ఎంసీ కమిషనర్ తో మాట్లాడి మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, సీనియర్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్, బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, రాందాస్ సంతోష్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, సయ్యద్ మబ్బు,ఫరీద్, అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, ఇందిరా ప్రియదర్శిని ఆశ చెన్నారెడ్డి, చంద్రకాంత్ ఇస్త్రారి, కన్న, సిరిగిరి రాజు, బాలరాజు యాదవ్ ఆగమయ్య, వెంకటేశ్వరరావు, ఫారుక్, మంద భాస్కర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పకు బస్సు సౌకర్యం



### బస్సును ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రాజీవ్ గృహ కల్పకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించారు. గత 10 సంవత్సరాలనుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఎంతోమంది నాయకులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకొనే పరిస్థితి లేక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వారి బాధలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కూకట్ పల్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హన్మంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నిర్మించిన రాజీవ్ గృహ కల్ప కాలనీకి మళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలలో బస్సు సౌకర్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేసారు. అదే విదంగా ప్రభుత్వ చౌక ధరల దుఖానాన్నీ సందర్శించి గడిచిన మొదటి సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు అంజాద్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి రాంచందర్ నాయక్, రవి, మర్తమ్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొక్కొండ మండలం బండ తిమ్మాపూర్ ప్రాంతంలో అతిపెద్ద కోకా కోల కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డిముఖ్యమంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు వెంక రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.
*-మనోహరాబాద్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):*

# దళారులను నమ్మి ప్రభుత్వ స్థలాలు కొనొద్దు

### బోడుప్పల్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



బోడుప్పల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): ప్రభుత్వ స్థలం కనిపిస్తే కబ్జాదారులు రెచ్చిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారని, భూములకు ధరలు పెరగడంతో అక్రమదారుల చూపు ప్రభుత్వ భూముల వైపు కబ్జాదారుల చూపు మల్లిందని, తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి కొందరు దళారులు చూస్తున్నారని పలుమార్లు హెచ్చరించిన వినకపోవడంతో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించామని మేడిపల్లి తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేడిపల్లి మండల పరిధిలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెంబర్ 63/1 నుండి63/25 లో ఎస్సీల కోసం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలంలో కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని సమాచారం రావడంతో మేడిపల్లి తహసీల్దారు ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ పర్యవేక్షణలో రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది ఇండ్లు, పునాదుల స్థాయిలోని అక్రమ నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. నిర్మాణ దారులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. గతంలో కూల్చివేతలు చేయడానికి రెవిన్యూ సిబ్బంది వస్తే కబ్జాదారులు రెచ్చిపోయి దాడులకు దిగుతున్నారని, కొందరు రాష్ట్ర నాయకుల పేరును వాడుతూ కూల్చివేతలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు ఇష్టానుసారంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని కబ్జాదారులు ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని, యదేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. దళారులను నమ్మి ప్రభుత్వ భూముల్లో స్థలాలు కొనవద్దని తెలిపారు.

## స్వచ్ఛ ప్రొద్దుటూరు సాధనకు సహకరించండి

### ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున విజ్ఞప్తి






ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): స్వచ్ఛ ప్రొద్దుటూరు సాధనకు ప్రజలు సహకరించాలని కమిషనర్ మల్లికార్జున తెలిపారు. సోమవారం కమిషనర్ పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక సుందరాచార్యుల వీధి మోటు నందు గల చెత్త పాయింట్ ను పరిశుద్ధ కార్మికులచే శుభ్రం చేయించారు. స్థానిక వసంతపేట నేతాజీ నగర్-1-2 రామేశ్వరంలోని ఆణ బంకు పరిసర ప్రాంతాలలో పర్యటించి అక్కడ కాలువలోని పూడికలను, ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. అలాగే వసంతపేటలోని డాక్టర్ లక్ష్మీదేవమ్మ అపార్ట్మెంట్ వెనుక వైపు గల కాలువ యందు చుట్టుపక్కల ప్రజలు కాల్వ యందు చెత్త వేయవద్దని స్థానిక ప్రజలను ఆదేశించారు. చెత్తను కుండీ, పురపాలక వాహనాలకు కాకుండా ఎక్కడైనా వేస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ప్రజలు చెత్త ను కాల్వలో, రోడ్లపై వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఏం గోవిందరెడ్డి, ఎస్నూర్భాషా,మలేరియామేస్త్రిటీ ఐజయ్యపాల్గొన్నారు.

# నేనెవ్వరినీ మోసం చేయలేదు

- నేను తప్పు చేశానని రుజువు చేసి ఉప్పల్ చౌరస్తాలో ఉరి తీయండి
- శ్రీ గాయత్రీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత భరత్ కుమార్



ఉప్పల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): నేను ఎలాంటి తప్పు చేయలేదు. ఎవరినీ మోసం చేయలేదు. నేను తప్పు చేశానని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని, నన్ను ఉప్పల్ చౌరస్తాలో ఉరి తీయండని శ్రీ గాయత్రీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత భరత్ కుమార్ శర్మ అన్నారు. తనపై మీడియా లో తప్పుడు కథనాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఉప్పల్ లోని కళ్యాణ్ పురిలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ నేను ఎవరి వద్దా అక్రమంగా టూర్స్ పేరుతో డబ్బులు వసూలు చేయలేదని, కైలాస మానస సరోవర యాత్ర కోసం డబ్బులు ఇచ్చిన వారిని ఎవరినీ ఇబ్బందులు పెట్టలేదు. వారి డబ్బులు ఎగ్గొట్టింది లేదు. కానీ కొంత మంది గిట్టని వాళ్లు నా ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నారు. నా దగ్గర పని చేసిన నమ్మక ద్రోహి అనిల్ ని అడ్డం పెట్టుకుని నన్ను దెబ్బ తీయాలని చూస్తున్నారు. నేను ఎంతో మంది గొప్ప గొప్ప వాళ్లను కైలాస మానస సరోవరం యాత్రలకు తీసుకెళ్లిన చరిత్ర వుంది. ఎంతో మంది సాధువులు, ఐఏఎస్ అధికారులను కూడా ఈ యాత్రలకు తీసుకెళ్లడం జరిగింది. వారి నుంచి అనేక ప్రశంసలు అందుకోవడం జరిగిందని వివరించారు. 2007 నుంచి కేవలం తాను భక్తి పరమైన తీర్థయాత్రలు మాత్రమే నిర్వహిస్తుంటాను. అందులో భాగంగా కైలాస మానస సరోవర యాత్ర లకు భక్తులను తీసుకెళుతుంటాను. ఇలాంటి యాత్రలు నిర్వహించడం కేవలం వ్యాపారమే కాదు ఆధ్యాత్మిక చింతన వున్నవాళ్లు మాత్రమే చేయగలరు. అయితే సక్రమంగా సాగుతున్న ఈ యాత్రలలో కరోనా కారణంగా 2020 నుంచి ఇప్పటి వరకు మన భారతీయులకు అనుమతి లేదు. ఇటీవల ఇతర దేశాల భక్తులకు, యాత్రికులకు అనుమతులిస్తున్నా మనకు ఇంకా చైనా ప్రభుత్వం యాత్రను అంగీకరించడం లేదు. అయితే కరోనా లాక్ డౌన్కు ముందు కొంతమంది యాత్ర కోసం అడ్వాన్స్లు ఇవ్వడం జరిగింది. మూడు సంవత్సరాల పాటు యాత్ర సాగకపోవడం డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగిన ప్రతి ఒక్కరికీ రిటన్ ఇవ్వడం జరిగింది. కొంత మంది నా మీద, మా సంస్థ మీద వున్న నమ్మకంతో ఎప్పుడు యాత్ర మొదలైన రెడీ అనుకున్న వారు కూడా వున్నారు. బహుశా ఈసారి మన భారతీయులకు అనుమతులు రావొచ్చు. అయితే కొంతమంది తనపై పని గట్టుకొని, తన వ్యాపారం దెబ్బ తీయాలనే కుట్రలు మొదలుపెట్టారు. నాపై కేసు కూడా నమోదు చేశారు. ఉప్పల్ పోలీసులను నా వద్ద వున్న ఆధారాలు ఇవ్వడం జరిగింది. కోర్టుకు కూడా సమర్పించడం జరిగింది. నన్ను రిమాండ్ చేసిన రోజే నాకు బెయిల్ కూడా వచ్చింది. నేను ఎక్కడికీ పారిపోలేదు. ఇల్లు, కార్యాలయం ఒకటే చోట వున్నాయి. ఎవరు వచ్చినా అన్ని వివరాలు ఇస్తాను. కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు వస్తున్న వార్తల్లో, ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని భరత్ కుమార్ చెప్పారు. నాపై నమ్మకం వున్న వారికి నేనేంటో తెలుసు. కొత్త వారిని భయ భ్రాంతులకు గురి చేసేలా దుష్ప్రచారం చేస్తున్న వారిపై తప్పకుండా చట్ట పరమైన చర్యలు తీసుకుంటాను. పరువు నష్టం దావా వేస్తాను. ఎవరెన్ని కుట్రలు చేసినా నేను నమ్మకం పునాదుల మీద నిర్మాణం చేసుకున్న వ్యాపారాన్ని ఎవరూ అడ్డుకోలేరని భరత్ కుమార్ అన్నారు. ప్రజలెవరో శ్రీ గాయత్రీ టూర్స్ అండ్ ట్రావెల్స్ మీద వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని భరత్ వేడుకున్నాడు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

### మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిర్వహణ



ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): దొరసానిపల్లెలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం నందు నివాసం ఉంటున్న కొర్రపాడు బాలమ్మ (88) అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు బందువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి ఆశ్రమం నిర్వాహకుడు సుబ్బారాయుడు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, జమ్మలమడుగు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ బాలు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై ప్రవీణ్



బెల్లంకొండ, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): కేంద్రంలోని ఎస్సై, ప్రవీణ్ సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయన వాహనాల యొక్క పత్రాలను పరిశీలించారు. హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. వాహన చట్టం అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఏ,ఎస్ఐ ముసలారావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో మంత్రి పొంగులేటి పర్యటన



ఇల్లందు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మొత్తం 15.38 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టానున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. తొలుత సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళు ్ళ 2.2 కిలోమీటర్ల రహదారి, ఎర్రాయిగూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి, దాసు తండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, బొడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి బంగారం పల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలోమీటర్లర హదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు , గంగారం నుండి ఉలవచిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్ టి ఎస్ టి ఎఫ్ నిధులు 15.38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పోగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు. రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. టేకులపల్లి మండలం గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా లేదా అని అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి స్వీకరించి దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తహసిల్దార్ భవానిని ఆదేశించారు. ఈ పర్యటనలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా,మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కిష్టాపూర్ రోడ్డు మరమ్మతులు చేపట్టండి

### అడుగడుగునా గుంతలతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు




మేడ్చల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ నుండి మేడ్చల్ కి వెళ్లే రహదారి అడుగడుగున గుంతలతో అద్వానంగా తయారైంది. ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ఎప్పుడు ఏమవుతుందోనన్న భయం వాహనదారులను వెంటాడుతుంది. అడుగడుగున పెద్ద పెద్ద గుంతలతో రోడ్డు ప్రమాదకరంగా మారింది. నిత్యం వేలాది వాహనాలు, ఆర్టీసీ బస్సులు సైతం ఈ రహదారి గుండా వెళ్తూ వస్తూ ఉంటాయి. చిన్న వర్షం పడితే చాలు డ్రైనేజీ నీళ్లు రోడ్డుపైకి వచ్చి వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ ఎం బి అధికారులు, మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకొని రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరారు.

## పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవం



ముస్తాబాద్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర )ముస్తాబాద్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు నీహారిక, సంజన పాల్గొన్నారు. నీహారిక మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన సందర్భంగా పాఠశాల ఏఏపిసి చైర్మన్ చందన ప్రధానోపాధ్యాయులు బాపురెడ్డి, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, చంద్రమౌళి, కన్నయ్య ,సుమలత, శివశంకర్ తదితరులు అభినందించారు.

## ఎల్పిజి భద్రతపై అవగాహన



విశాఖపట్నం, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): వంట గ్యాస్ వినియోగదారుల భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్పిసిఎల్ అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ హరీష్ కోట కోరారు. సోమవారం విశాఖలోని పెదవాల్తేరు చిన్మయ ఆశ్రయ ప్రాంగణంలో ఎల్పిజి భద్రతపై గ్యాస్ వినియోగ దారులకు సరైన అవగాహన పెంచడం కోసం మన వంటగది మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటిస్తే గ్యాస్ ప్రమాదాలు పూర్తిగా తగ్గి పోతాయన్నారు.

## వరి పంట కోత ప్రయోగం



బెల్లంకొండ, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): మండలంలోని కందిపాడు గ్రామంలో వరి పంట కోత ప్రయోగం-ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద కె.సైద వలి పొలంలో 5x5 విస్తీర్ణంలో నిర్వహించిన పంట కోత ప్రయోగంలో తడి ధాన్యం బరువు 20.52 కేజీలుగా పంట దిగుబడి నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి యు.అశోక్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ప్రసా ప్రసాద్ రావు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



బిక్కవోలు, 2 డిసెంబర్ (నిఘా న్యూస్): తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం మండల కేంద్రం బిక్కవోలు ఎస్సై వాసంశెట్టి రవిచంద్ర కుమార్ పర్యవేక్షణలో అనపర్తి సిఐ సుమన్ ముఖ్య అతిథిగా స్థానిక ప్రైవేట్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఓఎల్ఎక్స్ మోసాలు, సోషల్ మీడియా, ఉపాధి, లోన్ యాప్, ఫేక్ పోలీస్, ఓటిపి ఏటీఎం, క్రెడిట్ కార్డులు పేరుతో అనేక మోసాలు జరుగు తున్నాయన్నారు. ఈ మోసాల వల్ల అనేకమంది అవగాహన లేక ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుందని అటువంటివి జరగకుండా అరికట్టాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.

## తుఫాన్ బాధిత రైతులను అదుకోవాలి

### కౌలు రైతు సంఘం డిమాండ్



శ్రీకాకుళం, డిసెంబరు 2 (నిఘా న్యూస్): పంగల్ తుఫాన్ కి గత రెండు రోజులకు కురుస్తున్న వర్షాలకు వరిపంట తడిసి పాడైందని, వేలాది ఎకరాల్లో కోత,కుప్పలు తడిసి అపార నష్టానికి రైతులు గురయ్యారని కౌలు రైతుల సంఘం నాయకులు బి.ఆనందరావు ఆందోళ వ్యక్తం చేశారు. వజ్రపుకొత్తూరు మండలం పరిధిలో తడిసిన వరి కుప్పలు, ఓగులను రైతులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లు మాట్లాడుతూ ఎకరానికి రూ.25 వేలు రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు పంట చేతికి అందిన సమయంలో అకాల వర్షాలకు పంటలు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని అన్నారు. గత నాలుగేళ్ల అనావృష్టి గురైన రైతుకు ఈ సంవత్సరం కొంత పంట చేతికి వస్తుందని ఆశించిన రైతు నెత్తిన పిడుగులా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మొలకలు వచ్చిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ధర చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అపరాలు కూడా దెబ్బ తింటున్నాయని, వరికి అవసరాలకు ఎకరంకు రూ.25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని వారు కోరారు. రైతు పక్ష ప్రభుత్వం అని చెప్పు కోవడం కంటే నష్ట పరిహారం చెల్లించి రైతు ప్రభుత్వంగా రుజువు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టి భాస్కరరావు, బి.సుగుణవతి, డి.భాస్కరరావు నాయుడు టి.ధర్మారావు మాట్లాడుతూ కష్టాలలో వున్న రైతులను ఆదుకోవాలని వారు కోరారు. పంటలు పోయినప్పుడే పంటల బీమా వర్తింప చెయ్యాలని వారు కోరారు. భీమా మాహక్కు భీమా అమలుకు సరైన చర్యలు పాలకు చేపట్టడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యస్ సరోజినమ్మ,యన్ మోహన రావు. బి.రామకృష్ణ, యస్.సింహాచలం. ఆర్.మోహనరావు యన్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి మృతితో శోక సముద్రంలో కుటుంబం



అంబర్ పేట, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): అల్లారు ముద్దుగా పెంచుకున్న 21 ఏళ్ల వయస్సున్న పిల్లి మృతి చెందడంతో అంబర్ పేటకు చెందిన ఓ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. ఈ స్థానిక పటేల్ నగర్ రాజయ్య వీధిలో నివాసముంటున్న జూలూరు పుండరీ చారి, శ్రీదేవి దంపతులు ఇంట్లో 2004 సెప్టెంబర్ 19న ఓ పిల్లి పిల్లలను జన్మించింది. అందులో ఓ పిల్లిని శ్రీదేవి దంపతులు పెంచుకొని దానికి పొట్టి అని నామకరణం చేసి అల్లారుముద్దుగా పెంచారు. ఇటీవలనే 20 ఏళ్లు పూర్తిచేసుకుని 21వ ఏట అడుగు పెట్టిన పొట్టి జన్మదిన వేడుకలను ఈ కుటుంబం ఘనంగా నిర్వహించింది. ఈ పిల్లి మలమూత్ర విసర్జన టాయిలెట్ లోనే పోతుంది. ఈ పొట్టి పాలతో పాటు చేపలు చికెన్ ఐస్ క్రీమ్ ఇష్టంగా తింటుంది. ఇంటి యాజమానురాలు శ్రీదేవికి 2011 జూన్ 9వ తేదీ అర్ధరాత్రి చాతిలో నొప్పితో అవస్థలు పడుతుండగా పక్కనే ఉన్న ఈ పిల్లి గట్టిగా అరుస్తూ కుటుంబ సభ్యులను నిద్రలేపింది శ్రీదేవిని 108 సర్వీస్ ద్వారా హైదర్ గూడ లోని అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లగా గుండెపోటుగా వైద్యులు నిర్ధారించి స్టంట్ వేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెరిగిన ఈ పొట్టి తీవ్ర అస్వస్థకు గురువై సోమవారం తెల్లవారు జామున 5 గంటలకు చనిపోయింది పెంచుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. పిల్లుల జీవితకాలం 14-16 ఏళ్లు మాత్రమే ఉంటుంది. కానీ ఈ పొట్టి మాత్రం 21 ఏళ్లు జీవించి రికార్డును నెలకొల్పింది. బంధువులు పొట్టి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంత్యక్రియలు నిర్వహించారు.

## పాపారావు మృతి వామపక్ష పోరాటాలకు తీరని లోటు

### మృత దేహాన్ని రిమ్స్ ఆసుపత్రికి అందజేసిన కుటుంబ సభ్యులు



శ్రీకాకుళం, డిసెంబరు 2 (నిఘా న్యూస్): కోళ్ల పాపారావు మరణం వామపక్ష, అభ్యుదయ ఉద్యమాలకు తీరనిలోటని పలువురు అభిప్రాయపడ్డారు. సోమవారం కోళ్ల పాపారావు టెక్కలిలో మరణించారు. అతను ఆరోగ్యంగా ఉన్నప్పుడు సావిత్రి బాయ్ పూలే ట్రస్ట్ విశాఖపట్నం వారి ప్రోత్సాహంతో మరణం తర్వాత తన బాడీని రిమ్స్ శ్రీకాకుళం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి మెడికల్ స్టూడెంట్స్ పరిశోధనకు, ప్రాక్టికల్స్ లో అవగాహన పెంచుకొనుటకు దానం చేయడానికి తన అంగీకారాన్ని వ్రాత పూర్వంగా ఇచ్చారు.సోమవారం రిమ్స్ మెడికల్ కాలేజీకి మృతుడి భౌతిక దేహాన్ని తీసుకు వెళ్లారు. ప్రగతిశీల కార్మిక సంఘం సభ్యులు కోళ్ల పాపారావు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించారు.గతంలో ఇతను పీపుల్స్ వార్ పార్టీలో పనిచేశారు. ఆరోగ్యం బాగాలేక జనజీవన స్రవంతిలో కలసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాకరాపల్లి, సోంపేట థర్మల్ పోరాటంలో పాల్గొన్నారు. నౌపడ రైల్వే ఉద్యమంలో పాల్గొన్నారు. ఉప్పు కార్మికుల సమస్యల కోసం ఒక ఉద్యమం చేయాలని,ఉప్పు రైతులు, కార్మికుల పక్షంగా నిలబడాలని బలంగా వాదించేవారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడ దాకా ఉండలేకపోయానని ఎప్పుడు బాధపడే కోళ్ల పాపారావు మృతి ప్రజలకు, కార్మికులకు తీవ్రమైలోటు. అతనికి, కుటుంబ సభ్యులకు పలువురు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మరణిస్తూ జీవించాలనే తపనతో నేను మరణించిన తరువాత నా శరీరాన్ని సంప్రదాయం పేరుతో కర్మకాండలు నిర్వహించ కుండా, నేను జీవితకాలం నమ్మిన నాస్తిక,హేతువాద దృక్పథంతో నా శరీరాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగ పడేటట్లు నా శరీరాన్ని శ్రీకాకుళం రిమ్స్ కు 2023 ప్రపంచ అవయవ దానం దినోత్సవం సందర్భంగా తన శరీరాన్ని దానం చేశారు. రిమ్స్ నుండి వచ్చిన వారికి భౌతిక దేహాన్ని కుటుంబ సభ్యులు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి పుచ్చ దుర్యోధన, ధర్మారావు, కారి పురుషోత్తం, కే.ఎం.పి.ఎస్.నుండి బెలమర ప్రభాకరావు డీటీఫ్ కోత ధర్మారావు, ఏ.బి.ఎం. నుండి ధనలక్ష్మి, ఉద్దానం కళాకారులు, పి.డీ.ఎం.నుండి గంగయ్య, ఒడిశా కార్మిక సంఘం నాయకులు లోకనాథం, ఎం.పి.టి.సి. పీత వేంకట రమణ మూర్తి, మాజీ ఎంపిటిసి మామిడి రాము తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.


## ఏడు రోజులకోసారి అరగంట నీటి సరఫరా

- బస్తీల మంచినీటి సమస్యను తీర్చండి
- వాటర్ బోర్డు జీఎంల సమన్వయ సమావేశంలో
- ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): మల్కాజిగిరి నియోజక వర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధి బస్తీలకు మంచి నీటి సమస్యలు తీర్చాలని మల్కాజిగిరి, సికింద్రాబాద్ జీఎం లతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధి హిల్టాప్ కాలనీ, రామాంజనేయ నగర్, అయ్యన్ నగర్, జేఎల్ఎన్ఎస్ నగర్, న్యూ వేంకటేశ్వర నగర్ నీటి సరఫరా సమస్యలకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను కోరారు. గతంలో మంచినీరు సరఫరా రోజు విడిచి రోజు రెండు గంటల పాటు ఉండేదని, ఇప్పుడు ఏడు రోజులకోసారి అది కూడా కేవలం అరగంట మాత్రమే సరఫరా అయితుందని వివరించారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వాటర్ వర్క్స్ సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తెచ్చారు. మారెడ్ పల్లి రిజర్వాయర్ ద్వారా, మహింద్రహిల్స్ ట్యాంక్ నుండి మంచినీరు సరఫరా ఏడు రోజులకోసారి, అరగంట సేపు వదిలితే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పరిస్థితి చలి కాలంలోనే ఈ విధంగా ఉంటే రానున్న వేసవి కాలంలో ప్రజల పరిస్థితి ఏమిటని అన్నారు. గతంలో ఈ సమస్యపై వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని కూడా కలవడం జరిగిందని, నిధుల కొరత తో రిజర్వాయర్ నుండి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయలేక పోతున్నానమని ఆయన చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని సమావేశంలో ఎమ్మెల్యే అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునితా యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## మైసగళ్ళ జానీ ఆధ్వర్యంలో స్వాములకు నిత్యాన్నదానం



బోడుప్పల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): అన్నదానం మహాదానమని, ఎన్నో జన్మల పుణ్యంగా భావిస్తున్నామని మెడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్లోని వెంకట్ రెడ్డి కాలనీలో గల శ్రీ మల్లిఖార్జున స్వామి(పాత) దేవాలయంలో సోమవారం ప్రారంభమైన అన్నదానం 30 రోజుల పాటు సాగే నిత్య అన్నదాన కార్యక్రమం మైసగళ్ళ జానీ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల ధారణ స్వాములకు 30 రోజులపాటు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. 41 రోజులపాటు దీక్షను కొనసాగిస్తున్న స్వాములకు కఠిన నియమాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని పేర్కొన్నారు.కొన్ని ఏళ్లుగా సాగుతున్న ఈ కార్యక్రమం వేల మంది భక్తులకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని మైసగళ్ళ జానీ గురుస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పెద్ద ఎత్తున్న స్వాములు పాల్గోన్నారు.

## హాస్టల్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఎన్.ఎలక్షన్ రెడ్డి




ఉప్పల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): ప్రైవేటు హాస్టల్ నిర్వహిస్తున్న నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ హాస్టల్లో ఉంటున్న వారికి సరైన వసతులు కల్పించాలని ఉప్పల్ సిఐ ఇన్ ఎలక్షన్ రెడ్డి సూచించారు. సోమవారం ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్లో గర్ల్స్ బాయ్స్ హాస్టల్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. హాస్టల్లో ఉంటున్న వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించక పోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి హాస్టల్ కు సెక్యూరిటీని నియమించుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. గర్ల్స్ హాస్టల్లో ఉంటున్న మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూడాల్సిన బాధ్యత హాస్టల్ నిర్వాకులపై ఉంటుందని సూచించారు. సేఫ్టీ, సెక్యూరిటీ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులు తమ సమస్యలను పోలీసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎ.రామలింగారెడ్డి, ఎస్సై కోటేశ్వరరావు హాస్టల్ నిర్వాకులు పాల్గొన్నారు.

## సాయి తేజ హంతకులను కఠినంగా శిక్షించాలి: నామ



ఖమ్మం, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): ఖమ్మం నగరం రాపర్తి నగర్కు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడు నూకారపు సాయి తేజ యు.ఎస్. చికాగోలో హత్యకు గురైన ఘటనపై మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన సాయి తేజ దుండగుల కాల్పులలో హత్యకు గురికావడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. సాయి తేజ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సాయి తేజ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షిచారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్తున్న విద్యార్థుల భద్రత, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు. భారతీయ విద్యార్థుల భద్రతకు సంబంధించి అక్కడి దౌత్య కార్యాలయాలు సముచితమైన చర్యలు తీసుకోవాలని నామ విజ్ఞప్తి చేశారు. ఉన్నత చదువులు కోసం ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లే భారతీయ యువత ప్రాణాలు కోల్పోవడం గత కొన్నేళ్లుగా పునరావృతం అవుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధివిధానాలు రూపొందించాలన్నారు. ఈ ఘటనకు కారణమైన నేరస్థులకు కఠిన శిక్షను పడేలా కేంద్ర ప్రభుత్వం అక్కడి భారతీయ కార్యాలయాల ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.



తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా 'తెలంగాణ సాంస్కృతిక సారథి 'కళాకారులు బృందాలు కళాయాత్ర నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం, నందనగర్ జిహెచ్ఎంసి పరిసర ప్రాంతాలలో కాప్రా మండలం జవహర్ నగర్, కాప్రా, చెర్లపల్లి ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేశారు.

*-కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):*

## పేదలకు అండగా వయోజన విద్య




**రామడుగు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని వ్యాలీ ఆఫ్ బెరాకా మినిస్ట్రీస్ అధ్యక్షులు పట్టెం అబ్రహం ఆధ్వర్యంలో సోమవారం నిరుపేదలకు వయోజన విద్య అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా భారత్ వారి సహకారంతో రామడుగు, మల్యాల, కోడిమ్యాల, బోయినపల్లి మండలాల్లోని 20 గ్రామాలలో వయోజనవిద్య సెంటర్లు ప్రారంభించినట్లు సంస్థ అద్యక్షులు పట్టెం అబ్రహం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయా గ్రామాలకు పుస్తకాలు, పలకలు, బోర్డుల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సేవా భారత్ ప్రతినిధి ప్రవీన్ మాట్లాడుతూ సామాజిక సేవా ద్వారా పలు గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు వయోజనవిద్య ద్వారా లబ్ది చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, నర్సయ్య, దేవయ్య, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## శబరి యాత్రకు మోహిత్ రెడ్డి పయనం



**చంద్రగిరి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అయ్యప్ప మాల ధరించిన ఓ గురుస్వామి నుంచి ఇరుముడి కట్టుకున్న మోహిత్ రెడ్డి తల్లదండ్రులను నమస్కరించుకున్న తరువాత స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం శబరిమల యాత్రకు బయలుదేరారు. మండల కాలం అయ్యప్ప దీక్షను తీసుకున్న మోహిత్ రెడ్డి తొలిసారి కావడంతో గత పది రోజుల క్రితం పడిపూజను వైభవంగా నిర్వహించారు. తాజాగా ఇరుముడితో బయలుదేరి శబరిమల వెళ్లిన మోహిత్ రెడ్డి స్వామి దర్శనం చేసుకుని ఇంటికి తిరిగి వచ్చాక దీక్ష విరమణ చేయనున్నారు.

## వీ రన్ ఫర్ తిరుపతి పోస్టర్ ను ఆవిష్కరించిన

### శాప్ ఛైర్మన్ రవి నాయుడు



**తిరుపతి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ఈనెల 8వ తారీఖున తిరుపతిలో జరగనున్న వీ రన్ ఫర్ తిరుపతి ఈవెంట్ పోస్టర్ ను శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు ఆవిష్కరించారు. ఈ పోటీల్లో 10 కిమీ, 5, కిమీ, 3, కిమీ, విభాగాల్లో పోటీలు జరుగునున్నాయి. 10, కిమీ, రన్ విజేతకు రూ. 60 వేలు నగదు బహుమతి అందజేస్తారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ క్రీడల ద్వారానే మానసిక ఆనందం ఉత్సాహం మానసిక ధృఢత్వం ఏర్పడుతుందనితిరుపతి జరిగే వీ రన్ ఫర్ తిరుపతిలో పాల్గొనాలని కూటమి ప్రభుత్వం డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ గా మారుస్తుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టీ షర్ట్, మెడల్, ఈ సర్టిఫికెట్ అందిస్తున్నామని ఈవెంట్ నిర్వహకురాలు రాఘువేనా తెలియజేశారు.

## ప్రజా సమస్యలను ఏరోజు చెవిరెడ్డి పట్టించుకోలేదు

### చంద్రగిరి ప్రజలను కట్టు బానిసలుగా చేశారు



**చంద్రగిరి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నడు ప్రజలుగా గుర్తించలేదని కట్టు బానిసలుగా చూశారే తప్ప ప్రజా సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తిరుపతి ప్రెస్ క్లబ్ లో దుయ్యబట్టారు. గత కొద్ది రోజులకు మునుపు సొంత కార్యక్రమాలపై నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రెండు రోజుల పర్యటనలలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి చేసిన ప్రణాళికలను పులివర్తి నాని వివరించారనీ విన్న ముఖ్యమంత్రి చాలావరకు సానుకూలత తెలిపారు అన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ఎలిఫెంట్ హబ్ ఏర్పాటు

### పూర్తయిన డిపిఆర్ ప్రక్రియ



**పలమనేరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** పలమనేరు కౌండిన్య అటవీ ప్రాంత గ్రామాలపై తరచూ జరుగుతున్న ఏనుగుల దాడులను అరికట్టే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఈ ప్రాంతంలో ఎలిఫెంట్, టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో పంట ప్రాణ నష్టం వాటిల్లకుండ ఉండేందుకు అవకాశం ఉంటుందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో పలమనేరు మండలంలోని ముసలమడుగు అటవీ ప్రాంతంలో ఎలిఫెంట్ హబ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని ఇప్పటికే అధికారులు గుర్తించారు. అయితే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన నిధులు సైతం అటవీ శాఖ ఖాతాలో ఉండడంతో మొదటిసారి జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రాజెక్టుకు సంబంధించిన నివేదికను అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు స్థానిక ఎమ్మెల్యే విన్నవించారు. దీనిపై నాటి నుంచి నేటి వరకు ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహిస్తూన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సైతం పలమనేర్ ఎఫ్ఆర్ఓ నారాయణతో ఆయన పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రెండు వారాలుగా సుమారు 20 మందికి పైగా ఎలిఫెంట్ ట్రాక్టర్స్ మరియు అటవీ సిబ్బంది కర్ణాటక ప్రాంతంలో శిక్షణ పొందుతున్నారని, ప్రాజెక్టు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించి ఉన్నతాధికారులకు సైతం పంపడం జరిగిందని ఎఫ్ఆర్వో ఎమ్మెల్యేకు వివరించారు. ఈ ప్రాజెక్టుల ప్రధానంగా మదపటేనుగులను కట్టడి చేసేందుకు క్రాల్ ఏర్పాటు, శిక్షణ పొందిన ఏనుగుల కోసం ఎన్ క్లోజర్, సిబ్బంది క్వార్టర్స్, డిస్పెన్సరీ ఏర్పాటుకు అంచనాలు సైతం సిద్ధం చేయడం జరిగిందన్నారు. వీలైనంత త్వరగా టూరిజం హబ్ ఏర్పాటయ్యేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నామని ఆయనకు తెలియజేశారు. తక్కువ వ్యయంతో ప్రాజెక్టు పూర్తి కావాలనే పరిమితి పెట్టుకోక మంచి టూరిజం హబ్ ఏర్పాటయ్యేలా చొరవ చూపాలని నిధుల అంశంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏదేమైనా త్వరలో పలమనేరు ప్రాంతం ఎలిఫెంట్, టూరిజం హబ్ గా ఏర్పాటు అవుతుండడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ స్థలంలో పద్మనాయక ఫంక్షన్ హాల్

- కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్



**కరీంనగర్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పద్మనాయక ఫంక్షన్ హాల్ స్ పై పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ పద్మనాయక ఫంక్షన్ హాల్ ఏలాంటి నిర్మాణ అనుమతులు లేవని ఆరోపించారు. దీనపై రెవిన్యూ, నగరపాలక సంస్థ అధికారులతో ఈ భూమి పై సమగ్ర విచారణకు డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వ భూమి అని తెలితే తక్షణమే ఈ భూమిని అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు, హాస్టల్స్ విద్యార్థులకు స్వంత భవనాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్లు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ ఫంక్షన్ హాల్ కు నగరపాలక సంస్థ నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవు. ప్రభుత్వ భూమిని కొన్ని సంవత్సరాలుగా కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న ఫంక్షన్ హాల్ లకు రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ నిధుల నుండి 30లక్షలు కేటాయించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఈ నిధులను వెనక్కు తీసుకోవాలని కోరారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ కు నిబంధనలు ప్రకారం మూడు హాల్స్ కు పార్కింగ్ స్థలం లేదు. ఫంక్షన్ హాల్కు పర్మిషన్, పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి ఏమి లేవని అన్నారు. కానీ ఇవి ఏవి పట్టించుకోకుండానే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల అధికారుల తీరు పై అనేక అనుమానాలు వస్తున్నాయిణి అన్నారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ నిర్మాణం అనుమతుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ పై రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని, ప్రభుత్వ భూమి అని తేలితే తక్షణమే ఆ భూమిని జిల్లాలో అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు లేదా హాస్టల్స్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, బద్రినేత, నాయకులు మహేష్, రాము పాల్గొన్నారు.

# రుణ మాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి



### బిజెపి జిల్లా అధ్యక్షులు పగుడకుల శ్రీనివాస్

**మద్దూర్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలో బిజెపి నారాయణపేట జిల్లా అధ్యక్షులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు రైతు భరోసా కింద 7,500 రూపాయలు ఇస్తానని, రెండు లక్షల రుణమాఫీ, వృద్ధులకు వితంతువులకు నాలుగు వేల పెన్షన్, దివ్యాంగులకు ఆరు వేల పెన్షన్ కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తాను నిరుద్యోగులకు నాలుగు వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని విద్యార్థులకు లాప్ టాప్ లు స్కూటీలు ఇస్తానని, చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలతో ప్రజల ముందుకెళ్లి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పైన బిజెపి నాయకులు ఛార్జషీట్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగులపల్లి ప్రతాప్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బంటు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మదన్, కొడంగల్ నియోజకవర్గ కో కన్వీనర్ కే. రాము, మద్దూరు మండల అధ్యక్షులు భవానిశంకర్, కోస్గి మండల అధ్యక్షులు శ్రీకాంత్, గుండుమల్ మండల అధ్యక్షులు రాములు, సిపిరి వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, రాములు, తలారి సాయిలు, రాఘవేందర్ చారి, విజయం జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్, రాజు గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కనకప్ప, వెంకటయ్య, భరత్ కుమార్, సి. హరీష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆశాదీపం రేవంత్ రెడ్డి

### రేపటి పెద్దపల్లి విజయోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్దాం. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్న సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ ఆశాదీపం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నిదానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మేడ్చల్ జిల్లాలో నర్సింగ్ కళాశాల ప్రారంభం




**మెడ్చల్ కలక్టరేట్. డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమ్ అర్బన్ లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తో మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ను ఆన్‌లైన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభించే కార్యక్రమలో పాల్గొన్నారు. అలాగే 2024 నుండి ప్రారంభమవుతున్న కొత్త పారామెడికల్ కోర్సులు, డిప్లొమా ఇ ఇసిజి టెక్నాలజీ (డిఇసిజి), డిప్లొమా ఇ మెడికల్ స్టెరిలైజేషన్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ (డిఎంఎస్టి) ప్రారంభించారు. మల్కాజ్‌గిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి ప్రాంగణంలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైత్రి క్లినిక్ ప్రారంభించబడింది. ఈ క్లినిక్ వారంలో రెండు రోజులు సేవలు అందించి, ట్రాన్స్‌జెండర్ సమాజానికి సమగ్ర ఆరోగ్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్యా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉంది. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల స్థాపన, కొత్త పారామెడికల్ కోర్సుల ప్రారంభం జిల్లా యువతకు అధిక శిక్షణను అందించడం మాత్రమే కాకుండా, సమాజానికి అధునాతన ఆరోగ్య సేవలను అందించడంలో సహాయపడుతుంది అని తెలిపారు. కళాశాల విద్యార్థులను ఉద్దేశించి, ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాలు మీ భవిష్యత్‌కు మేల్కొలుపు గానే కాకుండా, సమాజానికి సేవ చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి దోహదం చేస్తాయి అన్నారు. ఈ అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకొని, మీ సేవలతో సమాజానికి మేలు చేయాలని అని సూచనలు చేశారు. ఈ కార్యక్రమం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, కుత్బుల్లాపూర్ ఈసిఐఎల్ ఎక్స్ రోడ్ ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు డాక్టర్ టి. రఘునాథ స్వామి, డా. శోభ రాణి, డాక్టర్. వంశీ కృష్ణ, కె. సంపూర్ణ డి. జయంతి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో ప్రజా పాలన విజయోత్సవం

### మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి





**దమ్మాయిగూడ, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన విజయోత్సవాలు సంబరాలను సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, నాయకులు కలసి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ ఘనంగా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ ఆఫీస్ నుండి పీ ఎస్ రావు కమాన్ రోడ్డు వరకు ర్యాలీ నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, డిఈఈ ఎస్.బాలమురళి, మేనేజర్ ఎ.వెంకటేశం, కౌన్సిలర్లు మంగళ్ పురి వెంకటేష్, రామారం శ్రీహరి గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, స్నేహ మహిళా సంఘాల టౌన్ మిషన్ కో -ఆర్డినేటర్ ఇంచార్జీ నరసింహ, స్నేహ మహిళా సంఘాల ఆర్ పిలు, స్నేహ మహిళా సంఘాల మహిళలు, అధ్యాపకులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా ర్యాలీ




**ఉప్పల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సేఫ్ ఇండియా పేరుతో ఉప్పల్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ట్రాఫిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించని, సెల్ ఫోన్ మాట్లాడుతున్న వాహనదారులకు, నిబంధనలు పాటించాలని వాలంటీర్లు వాన దారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ చైతన్య స్కూల్లో అవగాహన కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. లైసెన్స్ లు కుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడవపద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచు కోవాలని సూచించారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటు తనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు.

## షష్టి ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పి భవ్య



**బిక్కవోలు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలులో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలకు ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పి భవ్య కిషోర్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవములను పురస్కరించుకుని సదరు షష్టి జరుగు ప్రదేశములను స్నానాల రేవును బాణాసంచా జరుగు ప్రదేశాలను ట్రాఫిక్ డైవర్షన్ లను పర్యవేక్షించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్ ఎస్సై బి రవిచంద్ర కుమార్ పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులకు ఉచిత దర్శనం టోకెన్ల పంపిణీ

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** మొదటి, రెండవ, మూడవ, శ్రీ వారి దర్శనం ఉచిత టోకన్లు తిరుపతి రూరల్ మండలం పంచాయతీ భక్తులకు టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ ఈవో శ్యామల రావు, జేఈవో వెంకయ్య చౌదరి చేతుల మీదుగా టోకెన్లు అందజేశారు. ప్రజలకు ఉచిత శ్రీవారి దర్శనం కల్పించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేసిన భక్తులు. ప్రతి నెల 1వ మంగళవారం చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలంలోని ప్రజలకు ఉచిత శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు కి చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలాల ప్రజలకు ఉచిత దర్శనం కల్పించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వినతిపత్రం సమర్పించారు, సానుకులంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ముఖ్యంగా టీటీడీ చైర్మన్ బి. ఆర్ నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మూడు మండలాల స్థానిక ప్రజలకు ఉచిత శ్రీవారి దర్శనానికి సుమారు 2500



టోకన్లు పంపిణీ చేస్తున్నట్లు టిటిడి చైర్మన్, ఈఓ,జేఈఓ తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని శ్రీనివాస మంగాపురం, తిరుచానూర్ పద్మావతి అమ్మవారు ఆలయం చంద్రగిరి పరిధిలో ఉండటం సంతోషం వ్యక్తం చేశారు, ముఖ్యంగా శ్రీవారి మెట్టు మార్గాన స్థానిక ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు శ్రీవారిని దర్శించుకోవడానికి ఎక్కువగా శ్రీవారి మెట్టు మార్గాన వెళుతున్న భక్తులు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలానికి చెందిన ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం





## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ

**మధిర, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షను నెరవేర్చడం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నదని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లతతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలను ఆదుకోవడం కోసమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందచేయడం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసి,అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.విజయోత్సవ కార్యక్రమంలో అంతడుపుల నాగరాజు కళాబృందం ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ కళాకారులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ.గౌస్, మధిర తహశిల్దార్ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్,ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఏఎస్ డబ్ల్యుఓ వెంకటేశ్వర రావు, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత, మునిసిపల్ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వర రావు,సీనియర్ కళాకారులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్,మండల నాయకులు సూరంశెట్టి కిషోర్, అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పై మండిపడ్డ ఎమ్మెల్యే పవార్ రామారావు



**హైదరాబాద్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో చార్జి షీట్ విడుదల ప్రజా ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలిచిన మూసి ప్రక్షాళన అంటూ, ఆర్ఆర్ టాక్స్ పేరుతో రేవంత్ రెడ్డి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ అవినీతి చేస్తే హైడ్రా, మూసి ప్రక్షాళన పేరుతో రేవంత్ అవినీతికి పాల్పడుతున్నారన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అబద్దాలతో కాలం వెళ్లదీస్తు నారన్నారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి సీటులో కూర్చుని అర్హత లేని లేదని తక్షణమే పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లో ఫార్మసిటీ పేరుతో గిరిజనులకు చెందిన 20 ఎకరాల భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని, గుంట భూమి ఇవ్వకుండా చూస్తామని బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. రైతు రుణమాఫీ ఇప్పటివరకు మాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతటా నిరసనలు తెలిపి ఈనెల 5న ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ రాజేష్ బాబు, జిల్లా సహ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రొద్దుటూరులో దారుణ హత్య

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** పట్టణంలోని సుందరాచార్యుల వీధిలోని ఓ లాడ్జిలో రాఘవేంద్ర అలియాస్ పప్పీని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళితే, రౌడీషీటర్ పప్పీ ని ప్రొద్దుటూరు లోని లాడ్జి లో ఒక అద్దె గదిలో తనతో పాటు మద్యం సేవించిన కొంత మంది యువకులు మద్యం బాటిల్ తో తల పగలగొట్టి హత్య చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాల సమయంలో రూమ్ నుండి అరుపులు కేకలు లాడ్జి సిబ్బందికి వినిపించాయని, అయితే మద్యం మత్తులో యువకులు గొడవ పడుతున్నారేమోనని వారు అనుకున్నట్లు, ఉదయం షాంపూ ప్యాకెట్లు ఇవ్వటానికి రూముకు వెళ్లగా రాఘవేంద్ర అలియాస్ పప్పీ శవమై కనిపించాడని అక్కడి సిబ్బంది పోలీసులకు తెలిపినట్లు తెలిసింది. విషయం



దావానలంగా పట్టణం మొత్తం వ్యాపించడంతో ఒక్కసారి పట్టణ ప్రజల ఉలిక్కిపడ్డారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న ప్రొద్దుటూరు ఒకటో పట్టణ పోలీసులు, క్లూస్ టీం తో విచారణ చేపట్టి, డాగ్స్ స్క్వాడ్ రప్పించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. రౌడీ షీటర్ పప్పీ చనిపోవడానికి పాత కక్షలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్యకు గల పూర్తి సమాచారం తెలియ రావలసి ఉంది. సాయంత్రం నాలుగు గంటలకు పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. సంబంధిత వైద్యులు అందుబాటులో లేని కారణంగా పోస్టుమార్టం మంగళవారానికి వాయిదా పడినట్లు తెలుస్తోంది.

# షర్మిలపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

## ప్రొద్దుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ భాష

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** పిసిసి అధ్యక్షురాలు షర్మిలపై రాచమల్లు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష అన్నారు. సోమవారం స్థానిక 13వ వార్డులోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిసిసి ఛీఫ్ షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే షర్మిలా రెడ్డి పేరు ఉచ్చరించే సాహసం చేసేవారా అని ప్రశ్నించారు. వైఎస్ షర్మిలా రెడ్డిని విమర్శించడానికి జగన్మోహన్ రెడ్డి ఆమోదం ఉందా, లేకుంటే మీరే మీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారా అని తెలపాలన్నారు. అదానీతో విద్యుత్ కొనుగోలు విషయంలో ?వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఏటువంటి సంబంధం లేదంటూనే వైసీపీ నాయకులకు ఉలికి పటేందుకన్నారు. అన్నాచెల్లెళ్ల వ్యక్తిగత వ్యవహారాల గురించి ఇతరులు మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్ షర్మిలా రెడ్డికి రెండు వేల కోట్లు ఇస్తే జగన్ మీద విమర్శలు చేయదనే రాచమల్లు మాటలు సబబు కాదన్నారు. వ్యక్తిగత విమర్శలు




పక్కనపెట్టి గత పది సంవత్సరాలలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలియజేయాలని, 2019 ఎన్నికల్లో రాచమల్లును గెలిపిస్తే సంవత్సరానికి 500 కోట్ల చొప్పున ఐదు సంవత్సరాల్లో 2,500 కోట్ల నిధులు తెచ్చి ప్రొద్దుటూరుకు అభివృద్ధి చేస్తానని తెలిపారని, గత ఐదు సంవత్సరాల్లో ప్రొద్దుటూరుకు ఎన్ని కోట్లు నిధులు తీసుకొచ్చారు, చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేస్తారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో శంకుస్థాపన చేసిన పనులు ఆదిలోనే ఆగిపోయాయని, ప్రొద్దుటూరు అభివృద్ధి శిలా పలకాలకే పరిమితమైందని విమర్శించారు. రాజుపాలెం మండల రైతులకు కోటి రూపాయలు విరాళం ప్రకటించి రైతులకు ఎంత ఇచ్చారో తెలపాలని, ఏ రైతులకు పంచారో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొద్దుటూరు దర్గాకు కోటి రూపాయలు విరాళం ప్రకటించిన మీరు ఇచ్చింది కేవలం 37 లక్షలు మాత్రమే అని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరుకు రావలసిన మెడికల్ కాలేజీ ఏమైందని ప్రశ్నించారు. రాచమల్లు షర్మిలను వ్యక్తిగతంగా విమర్శిస్తే తాము రాజకీయంగా ఎదురుకుంటామని, ఒక్క వ్యక్తిగత విమర్శ చేస్తే తాము రాజకీయంగా 10 ప్రశ్నలు సంధిస్తామని, రాచమల్లు సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు.

# రక్తదాతలను అభినందించిన ఎమ్మెల్యే



**మలక్ పేట్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ఓల్డ్ మలక్ పేట్ లోని డివిజన్ పరిధి వహాద్ నగర్ లో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బీన్ అబ్దుల్లా బలాల పరిశీలించారు. రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. రక్తదానం చేయడం వల్ల మన మన ఆరోగ్యంతో పాటు ఒక ప్రాణాన్ని కూడా కాపాడినట్లు అవుతుందని ఎమ్మెల్యే చెప్పారు. మరెన్నో ఇలాంటి రక్త శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఓపెన్

**హైదరాబాద్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మీడియాతో



మాట్లాడుతూ ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన యాప్ను ఓపెన్ చేస్తాం. ప్రతి గ్రామానికి అధికారుల బృందాలు వస్తాయి' అని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా నిధులను అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

# ఐఎంఏ అధ్యక్షులుగా ఆర్ ఆర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

## ఘనంగా సన్మానించిన డాక్టర్.వై.ప్రవీణ్



**తిరుపతి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ఐ ఎం ఏ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ ఆర్ ఆర్ రెడ్డి ని బాలాజీ నర్సింగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ డాక్టర్.ఎలమంచిలి ప్రవీణ్ ఘనంగా సన్మానించామని తెలిపారు. సోమవారం తిరుపతిలోని అశోక ప్యాలెస్ హోటల్ నందు జరిగిన ఓ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ ఆర్ ఆర్ రెడ్డి ని బాలాజీ నర్సింగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో దృశ్యాలు వాలు కప్పి పుష్ప గచ్చులు అందించి గజముల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ బాల్యంలో ఒక డ్రాప్ స్టూడెంట్ గా ఉండి అంచలంచలుగా ఎదిగి ఒక మంచి డాక్టర్ గానూ మంచి సేవా భావం కలిగిన వ్యక్తిగానూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, ఉచిత రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. టీటీడీ మెడికల్ ఆఫీసర్ గా గానీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్గా గాని ఆయన చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ పార్థసారథి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్యామ్ బాబు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ వర్ల మధుసూదన్, డాక్టర్ శ్రీకర్ రాజు తదితరులు పాల్గొన్నారని డాక్టర్ వై.ప్రవీణ్ తెలిపారు.

# రెండు వాహనాలు, రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం



**తిరుపతి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ఏర్పేడు సమీపంలోని నిషేదిత అటవీ ప్రాంతంలోకి చొరబడుతున్న 14మందిని టాస్క్ ఫోర్సు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు వాహనాలు, గొడ్డళ్లు, రంపాలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీలు జీ బాలిరెడ్డి, వీ. శ్రీనివాసరెడ్డి మార్గనిర్దేశంలో ఆర్ఐ కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ ఆదివారం రాత్రి తిరుపతి జిల్లా కృష్ణాపురం ఫారెస్ట్ సెక్షన్ లో ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేపట్టారు. చింతలపాలెం సమీపంలోని నిషేదిత అటవీ ప్రాంతంలో ఒక ఇన్నోవా, బొలేరో గూడ్స్ వాహనాల్లో కొంతమంది దిగుతూ కనిపించారు. అనుమానించిన టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని చుట్టుముట్టగా, పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిని పట్టుకోగా, వారి వద్ద పిడిలేని ఇనుప బారిసలు, గొడ్డళ్లు, రంపపు చుట్ట, వంట చేసుకోవాడానికి అవసరమైన సామగ్రి కనుగొన్నారు. వాటితో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుని, అడవిలోకి చొరబడేందుకు వచ్చిన 14మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో 13మంది తమిళనాడుకు చెందిన వారు కాగా, ఒకరు చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సందీప్ పై దాడిని ఖండించిన దళిత సంఘాలు



**ధర్మపురి, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం దళిత సంఘాల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. పెద్దపల్లి కాంటెస్టెడ్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థి కట్కూరి సందీప్ పై కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రాత్రి 9గంటల సమయంలో సందీప్ ఇంటి మీదికి వెళ్లి ఇనుప రాడ్లతో దాడి చేసి గాయపరిచి అడ్డువచ్చిన తన కుటుంబ సభ్యులు మహిళలపై దాడి చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ సందీప్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడ్డ కుమ్మం చరణ్ కుమార్, పిడుగు సురేష్,పిడుగు రాజేశం, ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్య ప్రయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. సందీప్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పెరిక బానేష్,బొల్లి నందయ్య,సుంచు మల్లేశం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు రెడపాక పోశయ్య,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కాంపెల్లి జీవన్, ఎమ్మార్పీఎస్ నాయకులు కంపెల్లి రాజయ్య,దూడ సురేష్, పులిపాక లక్ష్మణ్,కొత్తూరి కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేట శ్రీ రమణ.. చే నంబర్ రహదారిపై రాకపోకలకు అనుమతి

## రోడ్డును పరిశీలించిన ట్రాఫిక్ ఏసిపి



**అంబర్ పేట్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా శ్రీ రమణ చౌరస్తా నుండి చే నెంబర్ చౌరస్తా వరకు మూసీవేసిన ప్రధాన రహదారిలో చిన్న వాహనాల రాకపోకలను అనుమతించేందుకు ట్రాఫిక్ పోలీసులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఏసిపి సంపత్ కుమార్, అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లెనిన్ బాబు లు సిబ్బందితో కలిసి సోమవారం ఈ రహదారిని పరిశీలించారు. పై భాగంలో ఫ్లైఓవర్ పనులు, కింద రోడ్డు పనులు పూర్తయిన ఎందుకు ఈ మార్గంలో వాహనాల రాకపోకలను ఎందుకు అనుమతించడం లేదని స్థానికులు ట్రాఫిక్ పోలీసులను ప్రశ్నించారు. గత ఏడాదిన్నరగా ఈ రోడ్డును మూసీవేయడంతో రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూసీవేసిన రోడ్డును వెంటనే తెరిపించి వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని వారు ట్రాఫిక్ పోలీసులను కోరారు. దీనిపై స్పందించిన ట్రాఫిక్ పోలీసులు ఈ మార్గంలో ముందుగా లైట్ వెహికల్స్ ను అనుమతిస్తామని హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.ఈ మార్గంలో బస్సులు లారీల హెవీ వెహికల్ రాకుండా ఇరువైపులా ఇనుప గడర్ల ఏర్పాటుచేసి,చే చౌరస్తాలోని ట్రాఫిక్ సిగ్నల్స్ ని పునరుద్ధరిస్తామని ట్రాఫిక్ పోలీసులు చెప్పినట్లు వారు తెలిపారు. త్వరలో ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ పోలీసులు అనుమతించేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యానగర్ లో ఆర్ కృష్ణయ్య ఫీజు దీక్ష



**విద్యానగర్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విద్యానగర్ లోని బీసీ భవన్ లో విద్యార్థులతో కలిసి ఆయన ఫీజు దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, నీల వెంకటేష్, తంగెళ్ళమూడి నందగోపాల్, రాందేవ్ మోడీ పాల్గొన్నారు.




## రోజుకో మాట పూటకో హామీ

**ఉప్పల్ చౌరస్తాలో బిజెపి నేతల ధర్నా**

**కాంగ్రెస్ ఏడాది పాలనపై**

**విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్**

**ఉప్పల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసి ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయక పోవడం సిగ్గుచేటని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఉప్పల్ చౌరస్తాలో సోమవారం భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ రోజుకో మాట మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. సంవత్సర కాలంలో ఏ ఒక్క హామీని పూర్తిచేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, షామీర్పేట ధర్మారెడ్డి, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్రావు, మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, రావుల బాలకృష్ణ గౌడ్, ఏసూరి యాదగిరి, మర్నేని ఫణిందర్, రేవెల్లి రాజు, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, తీగ విఠల్ రావు, వర్కల రాజేందర్ గౌడ్, గొరిగే వెంకటేష్ బసవరాజ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, ఉప్పు శంకర్ గుప్తా, నర్సింహా, ఈదులకంటి నవీన్ గౌడ్ , శ్రీకాంత్, రావుల అఖిలేష్ గౌడ్, పరశురాం, మేనక, అనిత ,కాయ సత్యనారాయణ బిజెపి, బిజెవైఎం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## జిల్లాకు నర్సింగ్ కళాశాల పారా మెడికల్ కోర్సులు

**కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, డిసెంబర్2 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించిన సమావేశంలో వర్చువల్ పద్ధతిన కొడంగల్‌కు నర్సింగ్ కళాశాల, వైద్య విద్య కళాశాలకు పారా మెడికల్ కోర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, డయాలసిస్ టెక్నీషియన్స్, ట్రాన్స్ జెండర్ క్లినిక్లు ప్రారంభించడంతో, కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రభుత్వ వైద్య విద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపాల్ పద్మమాలిని, ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రొఫెసర్లతో, విద్యార్థులతో జూమ్ సమావేశం ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కోర్సులు ప్రారంభం కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.

## రివాల్వర్‌తో కాల్చుకొని ఎస్ఐ మృతి





**వాజేడు డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఓ ఎస్ఐ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై రుద్రారపు హరీష్ మండల సమీపంలో గల ముల్లకట్ట బ్రిడ్జి వద్దగల రిసార్ట్‌లో తన వద్దనున్న సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కాగా ములుగు జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన భారీ ఎన్కౌంటర్ తర్వాత వాజేడు మండలం ఎస్సై ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతుంది. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలవాల్సి ఉంది.

# మేడిపల్లి మండలంలో...

# కబ్జాలను పరిశీలించిన హైడ్రా

**బోడుప్పల్, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం జంట కార్పొరేషన్ లలో పలు అక్రమాలపై పిర్యాదులు రావడంతో హైడ్రా టీమ్ ఎంటర్ అయ్యింది. దింతో ఒక్కసారిగా జంట కార్పొరేషన్ లలో అలజడి రేగింది. గతంలో బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచర్ల చింతల చెరువు బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలపై కొత్త కిషోర్ గౌడ్, కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్‌లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు పిర్యాదు చేశారు. అలానే పీర్జాదిగూడ మున్సిపాలిటీలో సర్వే నంబర్ 1 లో గ్రేవ్ యార్డ్ కబ్జాకు గురి అయ్యిందని చార్లెస్, మదార్‌లు పిర్యాదు చేయడంతో సోమవారం హైడ్రా టీమ్ లోకల్ సంబంధిత అధికారులతో పర్యటించి వివరాలు సేకరించారు. పర్యటించిన వారిలో హైడ్రా టీమ్ అడిషనల్ కలెక్టర్ సుధా, తహసీల్దార్ హేమ, ఏఈ విజయ కుమార్ లతో పాటు మేడిపల్లి తహసీల్దార్ హసీనా, పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ రఘు, ఇరిగేషన్ ఏఈ పరమేష్, ఆర్ఐ లు రాకేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

> "మేడిపల్లిలో చెరువులను కబ్జా చేసిన నేతలు వందల కోట్ల రూపాయలను వెనకేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండల పరిధిలోని రా చెరువు సుద్ధకుంట పుల్కంచెరువు పీర్జాదిగూడ పెద్ద చెరువు, ఉప్పల్ నల్ల చెరువు కాలువను కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. అదేవిధంగా పోచమ్మ కుంట చింతలచెరువు, అనేక చెరువులను పార్టీలకు అతీతంగా నేతల సారథ్యంలోనే నామరూపాలు లేకుండా పోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తపరిచారు. హైడ్రా అధికారం ఫిర్యాదులపైనే దృష్టి సారించకుండా చెరువులు ప్రభుత్వ భూముల పై దృష్టి సారించి వాటిని రక్షించాలని కోరారు. మేడిపల్లిలో ఏకంగా మూడు వేల గజాల ప్రభుత్వ స్థలంలో లేఅవుట్ వేసి అమ్ముకున్న ఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై పూర్తి ఆధారాలతో త్వరలో వరుస కథనాలు నిఘా ప్రారంభిస్తుంది. ఈ వ్యవహారంలో ఏకంగా పోలీసులే బాధితులుగా ఉండడం గమనార్హం."





## మంత్రి అచ్చెన్నాయుడు రౌడీయిజం పెరిగింది

**రద్దు చేసిన బాధితుల పెన్షన్లను పునరుద్ధరించండి**

**కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ఎమ్మెల్సీ దువ్వాడ**

**శ్రీకాకుళం, డిసెంబరు 2 (నిఘా న్యూస్):** టెక్కలి నియోజకవర్గంలో అర్హులైనవారి పెన్షన్లు తొలగి%శీ%చారంటూ బాధితులతో కలిసి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ స్వప్నిక దినకర్ పు%శీ%డ్కర్ కు పిర్యాదు చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి కె.అచ్చన్నాయుడు జిల్లాలో చేస్తున్న రౌడీయిజం,దాష్టీకం చాలా తీవ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోటబొమ్మాళి మండలం తాడిపత్తి సచివాలయం పరిదిలో ఇరవై మంది పెన్షన్లు నిలిపేయాలని అచ్చెన్నాయుడు లేఖ రాశాడు.అతని లేఖలో పేర్కొన్న వారిలో పెన్షన్‌కి అర్హులైన వారే ఉన్నప్పటికీ కక్షతో నిలుపుదల చేశారు. ఎందుకు వాల్ల పెన్షన్ రద్దు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. మంత్రి చెబితే పెన్షన్ రద్దు చేస్తారా అని నిలదీశారు. పెన్షన్ రద్దు చేయడానికి మంత్రి ఎవరు. బాధితుల అర్హతలు ఎక్కడికి వెళ్ళిపోయాయి అని ప్రశ్నించారు.ఇలా ప్రతి గ్రామంలోనూ వాళ్లకి ఇష్టంలేని వారి లబ్ధిదారుల పెన్షన్లు రద్దు చేస్తున్నారు. పెన్షన్ రూ. 4 వేలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక పెన్షన్లు పీకేయటం,ఓటు వేయలేదని రద్దు చేయటం ఎంతవరకు సమంజసం అన్నారు. రద్దు చేసిన పెన్షన్లు వెంటనే పునరుద్దించకపోతే దీన్ని ఉద్యమంలాగా తీసుకువెళతాం, రోడ్డెక్కి గట్టిగా పోరాడుతాం, ఇలాంటి పద్ధతులు మానుకోవాలని లేదంటే



తీవ్ర పరిణామాలు తప్పవని మంత్రిని హెచ్చరించారు. సంతబొమ్మలి మండలంలో 35 మంది లబ్ధిదారులకు కేటాయించిన హుదూద్ ఇండ్లను మంత్రి రద్దు చేసే ప్రయత్నం చేశాడు. వాటిపై కోర్టును ఆశ్రయిస్తే కోర్టు స్టేటస్ కో విధించిందని వివరించారు.ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు.అధికారంలోకి వచ్చి ఆరు నెలల అవుతున్న సూపర్ సిక్స్ ను కూటమి ప్రభుత్వం అమలు చేయటం లేదు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంచం తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు ఇపుడు ప్రజలపై పెనుభారం వేస్తున్నారని ఆరోపించారు.

## రామంతపూర్‌లో నకిలీ వైద్యుల గుట్టురట్టు

- **ఎలాంటి అర్హతలు లేకున్నా చికిత్సలు చేస్తున్న నకిలీ వైద్యులు**
- **తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధులు**






**ఉప్పల్, డిసెంబర్ 2(నిఘా న్యూస్):** తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కి వచ్చిన ఫిర్యాదుల మేరకు కౌన్సిల్ మెంబెర్స్, పిఆర్ కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్, సిపిడి కమిటీ చైర్మన్ డా ప్రతిభ లక్ష్మి, హెచ్ ఆర్ డి ఏ రాష్ట్ర నాయకులు డా. బి.వంశీ కృష్ణ ఉప్పల్, రామంతాపూర్, బీరప్ప గడ్డ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. రామంతాపూర్ నెహ్రు నగర్ ప్రాంతంలో ఎస్వీఎల్ క్లినిక్, డాక్టర్ నర్సింహా చారి, ఎంబీబీఎస్ పేరు మీద అనుమతి తీసుకొని నకిలీ వైద్యుడు ఆవంచ సురేష్ మాత్రమే రోజూ ఉంటూ తానే డాక్టరు గా చెప్పుకుంటూ మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో వైద్య పరంగా ఎటువంటి విదర్హత లేకుండా చికిత్స చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. డాక్టర్ నర్సింహా చారికి నోటీసు ఇవ్వడంతో పాటు నకిలీ వైద్యుడు ఆవంచ సురేష్ పై కేసు నమోదు చేయనున్నారు. అదే ప్రాంతంలో శ్రీ బాలాజీ ఫస్ట్ ఎయిడ్ నిర్వాహకుడు తురగా నాగేశ్వర్ రావ్ నొప్పి నివారణ ఇంజెక్షన్స్, ఇతర షెడ్యూల్ హెచ్ మందులు చట్ట విరుద్ధంగా ఆశాస్త్రీయంగా పేషెంట్లకి ఇస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేయనున్నారు. రామంతాపూర్ లోని రామ్ రెడ్డి నగర్ లో రామంతాపూర్ ఆర్.ఎం.పి అసోసియేషన్ ప్రెసిడెంట్, ఉషోదయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు యాదగిరి డాక్టరు అని పేర్కొంటూ, ప్రెస్క్రిప్షన్స్ రాస్తూ చట్ట విరుద్ధంగా మందులు రాయడంతో పాటు డిస్టిల్ వాటర్ వయల్స్ ని వందల సంఖ్యలో నిల్వ వుంచి వాటినే సూది మందులాగ ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వాటితో పాటు ఆంటిబయోటిక్ ఇంజెక్షన్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్స్ పేషెంట్స్‌కి వాడుతున్నట్టు తగు ఆధారాలు సేకరించారు.ఉప్పల్ ప్రాంతంలో బీరప్ప గడ్డ వద్ద నకిలీ వైద్యుడు బి.శ్రీను డాక్టర్ అని పేర్కొంటూ మందుల ప్రెస్క్రిప్షన్ రాయడంతో వందల సంఖ్యలో నొప్పి నివారణ ఆంపుల్స్, పిల్లలకి వాడే ఆంటిబయోటిక్స్ సిరప్‌లు, స్టెరాయిడ్ వయల్స్ డ్రగ్ కంట్రోల్ అథారిటీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా విఐఈఈ ఎల్ఏసి గ్రూప్ హెల్త్ కేర్ ఏజెన్సీ, బోడుప్పల్ నుండి చట్ట విరుద్ధంగా తీసుకోచ్చి నిల్వ ఉంచి వాడుతున్నట్టు గుర్తించామని సదరు మెడికల్ ఏజెన్సీ పైన డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమల్ హాసన్ రెడ్డికి వెంటనే ఫిర్యాదు చేశామని వారు కూడా సత్వరమే స్పందించారని డా.నరేష్ కుమార్ తెలిపారు.



## పట్టపగలే పొలాల్లో సంచరిస్తున్న పెద్దపులి

**పెద్దపులి సంచారంతో వణుకుతున్న పాతపట్నం ప్రజలు**

**శ్రీకాకుళం, డిసెంబరు2 (నిఘా న్యూస్):** గత అయిదు రోజులుగా పెద్దపులి సంచరిస్తున్నందున శ్రీకాకుళం జిల్లా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఐదు రోజుల క్రితం సంతబొమ్మాళి మండలం పెద్ద కేసినాయుడు పేట గ్రామంలో గుర్తు తెలియని జంతువు దాడి చేసి ఆవును చంపివేసింది.ఈ సంఘటన అర్ధరాత్రి జరగడంతో తీవ్రంగా భయబ్రాంతులకు గురి అయ్యారు.విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు పరిశీలించి పెద్దపులి అడుగులుగా గుర్తించారు.వ్యవసాయ పనులు సమయం అయినందున ఎటువైపు నుండి పులి దాడి చేస్తుందనే భయంతో సంతబొమ్మాళి మండల ప్రాజులు ఆందోళనకు గురి అయ్యారు.ఆ మరుసటి రోజు రాత్రి జాతీయ రహదారి దాటుతుండగా కోటబొమ్మాళి మండలం పొడుగుపాడు సమీపంలో 108 సిబ్బంది పెద్దపులిని చూసి ఫోటోలు తీసి పోలీసులకు,అటవీ శాఖ అధికారులకు తెలియపర్చారు.దీంతో అటవీశాఖ అధికారులు పెద్దపులి సంచరించే ప్రదేశాలు పరిశీలించి పెద్దపులి అడుగులను గుర్తించి ఈ ప్రాంత ప్రజలను తగు జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు. కొండలు సమీపంలో ఉన్నందున ఏ కొండపైన కాపుకాసి దాడి చేస్తుందోనని రైతులు, వ్యవసాయ కూలీలు, పాదచారులు, వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు.ఈ సమయంలో శనివారం సారవకోట మండలం జమచక్రం ప్రాంతంలో పొలం పనులకు వెళ్లిన స్థానిక రైతు పొలంలో ఉన్న అడుగులను పెద్దపులి ఆనవాలుగా ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండల ప్రజలు పులి వేరే ప్రాంతానికి వెళ్ళినందున ఇక పొలం పనులు భయం లేకుండా చేసుకోవచ్చని ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం పాతపట్నం పరిసర ప్రాంతాలలో పట్టపగలే పొలాల్లో సంచరిస్తున్న పులిని చూసి ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు.

## అందునిపై మాజీ ఎంపీటీసీ దాడి

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు**

**వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు రాధిక ఖండన**



**మద్దూర్, డిసెంబర్ 2(నిఘా న్యూస్):** మండల పరిధిలోని ఓ ప్రజాప్రతినిధి దివ్యంగునిపై దాడికి పాల్పడ్డాడని బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నంది పహాడ్ గ్రామ పంచాయతీలో ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దివ్యాంగుడైన గుర్రల్లి నరేష్ తండ్రి అంజిలప్ప పై అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి దాడి ఘటనపై దివ్యాంగుల హక్కుల జాతీయ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు రాధిక తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె ఆమె మాట్లాడుతూ 100 శాతం కళ్ళు కనిపించని నరేష్ పై ఇంత దారుణంగా దాడి చేయడం సభబు కాదని ఈ దారుణానికి పాల్పడిన మాజీ ప్రజా ప్రతినిధి, ప్రజ సమస్యలను పరిష్కరించే బాధ్యత కలిగిన ఎంపీటీసీగా పనిచేసిన వ్యక్తే ఇలాంటి దారుణానికి పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు. కావున అధికారులు వెంటనే స్పందించి కేసు నమోదు చేసి బాధితుడికి నాయ్యం చేకూరేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. లేనియెడల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణానికి...

# రంగులేస్తే అనుమతులు ఉన్నట్లేనా..?

- **డిడి కాలనీలో ఆక్రమ నిర్మాణంపై చర్యలకు వెనుకాడుతున్న జిహెచ్ఎంసి**
- **జి ప్లస్ టూ, ద్వారా మరో అంతస్తుకు అనుమతి ఆపై మూడంతస్తుల నిర్మాణం**
- **కాలనీ వాసుల ఫిర్యాదులు బుట్టదాఖాలు**



**అంబర్‌పేట, డిసెంబర్ 2 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ సర్కిల్ -16 పరిధిలోని డిడి కాలనీలోని బి-లైన్ లో ఓ బిల్డర్ నిబంధనలను తుంగలో తొక్కి ఆక్రమంగా భవనాన్ని నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బి లైన్లో ఓ బిల్డర్ 300 చదరపు గజాల స్థలంలో జిహెచ్ఎంసి నుంచి జి ప్లస్ టూ, టిడిపి ద్వారా మరో అంతస్తుకు అనుమతి పొంది నిబంధన విరుద్ధంగా ఆరంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడు.అలాగే ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా రోడ్డును కొద్దీ మేర ఆక్రమించి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆక్రమ నిర్మాణంపై కాలనీకి చెందిన కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఆక్రమ నిర్మాణం పై కాలనీకి చెందిన ఓ వ్యక్తి కోర్టులో సైతం కేసు వేసినట్లు తెలిసింది. కాలనీలో చేపడుతున్న ఆక్రమ నిర్మాణాన్ని కాలనీ వాసులు అందరూ వ్యతిరేకిస్తూ ఫిర్యాదులు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం బిల్డర్ పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాలనీవాసుల సమాచారం మేరకు ఈ ఆక్రమ నిర్మాణంపై నిఘా తెలుగు దిన పత్రికలో గత అక్టోబర్ 23వ తేదీన డిడి కాలనీలో ఆక్రమ నిర్మాణాలు జోరు అనే శీర్షికతో వార్తా కథనం ప్రచురితమైంది. అయినప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి ఆక్రమంగా భవనాన్ని నిర్మిస్తున్న బిల్డర్‌పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత రెండు నెలలుగా డిడి కాలనీ బి బ్లాక్ కొనసాగుతున్న ఈ ఆక్రమ నిర్మాణంపై వరుసగా ఫిర్యాదులు అందుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై 'నిఘా' న్యూస్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా పోలీస్ బందోబస్తు ఇచ్చిన వెంటనే ఈ ఆక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాదాపు నెలన్నర రోజులు గడుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో ఇదే అదనుగా సదరు బిల్డర్ భవనానికి గుట్టు చప్పుడు కాకుండా లోలోపల పెయింటింగ్ పనులు పూర్తిచేస్తూ బురిడీ కొట్టించే ప్రయత్నాలు చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణంలో భారీ ఎత్తున డబ్బులు చేతులు మారడంతోనే టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com